



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 16 పేజీలు : 8+8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : హైదరాబాద్ శుక్రవారం 28 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 16 PAGES : 8+8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : HYDERABAD FRI 28 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form : Hyderabad, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


## గ్రూప్–2 ర్యాంకర్లకు భారీ ఊరట



- తెలంగాణ 'గ్రూప్ 2'పై సింగిల్ బెంచ్ తీర్పును సస్పెండ్ చేసిన హైకోర్టు
- 2015 గ్రూప్ 2 ర్యాంకర్లకు ఊరట
- ఎంపికైన అభ్యర్థుల జాబితాను రద్దు చేసిన సింగిల్ బెంచ్
- తాజాగా సీజే ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు




**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ గ్రూప్ 2 (2015) వివాదంపై సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును హైకోర్టు సస్పెండ్ చేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే) నేతృత్వంలోని ధర్మాసనం గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుతో గ్రూప్ 2 ర్యాంకర్లకు ఊరట లభించింది. 2015–16 లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్–2 పరీక్షల్లో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే.దీనిపై పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. వైట్ నర్, దిద్దుబాటు ఉన్న జవాబు పత్రాలను మూల్యాంకనం చేశారని టీజీపీఎస్సీపై ఆరోపణలు చేశారు. ఈ కేసును విచారించిన హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం.. గ్రూప్ 2 లో ఎంపికైన వారి జాబితాను రద్దు చేసింది. ఈ తీర్పుపై టీజీపీఎస్సీ మరోమారు హైకోర్టును ఆశ్రయించగా.. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం విచారించి తాజాగా సింగిల్ బెంచ్ తీర్పును రద్దు చేసింది.

## 54 మంది చనిపోయిన ఘటన చిన్నదేమీ కాదు

### పోలీసులపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం

- సిగాచీ ఫార్మా పేలుడు ఘటనపై పోలీసుల దర్యాప్తుపై హైకోర్టు ఆగ్రహం
- ఇంత పెద్ద ఘటనకు డీఎస్పీతో దర్యాప్తా అని ప్రశ్నించిన సీజే
- ఇప్పటివరకు నిందితులను గుర్తించకపోవడంపై తీవ్ర అసంతృప్తి
- పూర్తి నివేదికతో హాజరు కావాలని దర్యాప్తు అధికారికి ఆదేశం
- తదుపరి విచారణను డిసెంబర్ 9కి వాయిదా వేసిన ధర్మాసనం




**హైదరాబాద్ పెన్ పవర్:**సిగాచీ ఫార్మా పరిశ్రమలో 54 మంది కార్మికుల ప్రాణాలను బలిగొన్న పేలుడు ఘటనలో పోలీసు దర్యాప్తు తీరును తెలంగాణ హైకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. ఇంత పెద్ద దుర్ఘటన జరిగి నెలలు గడుస్తున్నా దర్యాప్తు పూర్తి కాకపోవడంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇది సాధారణ ప్రమాదం కాదని, ఇంతటి ఘోరంపై దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని చెప్పడం దారుణమని వ్యాఖ్యానించింది.ఈ ఘటనపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పోలీసుల వైఖరిపై ధర్మాసనం ప్రశ్నల వర్షం కురిపించింది. "ఇప్పటికే 237 మంది సాక్షులను

వివరాలు 2లో..

## బంగాళాఖాతంలో 'దిట్వా' తుపాను...

- శనివారం నాటికి దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరంపై ప్రభావం చూపే సూచన
- తమిళనాడులో భారీ నుంచి అతి భారీ వర్షాల హెచ్చరిక
- ప్రధాన పోర్టుల్లో ప్రమాద హెచ్చరికలు జారీ.. మత్స్యకారులు అప్రమత్తం




**హైదరాబాద్ పెన్ పవర్:** నైరుతి బంగాళాఖాతంలో, శ్రీలంక తీరానికి సమీపంలో ఏర్పడిన వాతావరణ వ్యవస్థ గురువారం తీవ్ర వాయుగుండంగా బలపడింది. ఇది గురువారం సాయంత్రానికి తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

వివరాలు 2లో..

## ఆన్‌లైన్ కంటెంట్‌పై బాధ్యత ఉండాల్సిందే



- ఆన్‌లైన్ కంటెంట్‌కు జవాబుదారీతనం తప్పనిసరి అన్న సుప్రీంకోర్టు
- సొంత ఛానల్ ఉందని బాధ్యతారాహిత్యంగా ఉండటం సరికాదని కీలక వ్యాఖ్యలు
- యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా వివాదంపై విచారణ
- వినియోగదారుల కంటెంట్ నియంత్రణపై కేంద్రానికి ఆదేశాలు
- నిబంధనల రూపకల్పనకు నాలుగు వారాల గడువు

వివరాలు 2లో..

## హైదరాబాద్ ను పొల్యూషన్ నుంచి కాపాడేందుకే హిల్ట్ పాలసీ..

### ప్రతిపక్షాలవి దుష్ప్రచారం




**హైదరాబాద్ పెన్ పవర్:**ఇండస్ట్రియల్ భూముల్లో కుంభకోణానికి అవకాశమే లేదన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్?ఫర్మేషన్ (హిల్ట్) పాలసీతో ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. ఒకరు 9 వేల ఎకరాలు కొల్లగొడుతుందని..మరొకరు రూ. 5 లక్షల కోట్ల స్కామ్ అని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అసలు ఇందులో స్కాం ఎక్కడుందో బయటపెట్టాలన్నారు. ఇండస్ట్రియల్ పాలసీపై ప్రతిపక్షాలవి అసత్య ప్రచారం అని తెలిపారు. కాంగ్రెస్ సర్కార్ ఏం చేసినా..బీఆర్ఎస్ అడ్డుకోవాలని చూస్తోందని ధ్వజమెత్తారు. ప్రభుత్వంపై బురద జల్లే కుట్రలను

వివరాలు 2లో..

## పవన్ కల్యాణ్‌వి తెలివితక్కువ మాటలు




- కోనసీమకు తెలంగాణ నేతల దిష్టి తగిలిందన్న పవన్ కల్యాణ్
- పవన్‌వి తెలివితక్కువ మాటలంటూ జగదీష్ రెడ్డి కౌంటర్
- మా దిష్టి కాదు, ఏపీ వాళ్ల దిష్టే హైదరాబాద్‌కు తగిలిందన్న జగదీశ్
- మెదడు వాడకుండా మాట్లాడేవాళ్లు డిప్యూటీ సీఎంలయ్యారంటూ విమర్శ
- రెండు రాష్ట్రాల మధ్య రాజకీయ దుమారం రేపిన 'దిష్టి' వ్యాఖ్యలు

వివరాలు 2లో..

## ప్రపంచానికే ఆదర్శం మన యువత.. వారి వల్లే స్టార్టప్ విప్లవం సాధ్యమైంది

- భారత జెన్-జెడ్ యువతపై ప్రధాని మోదీ ప్రశంసలు
- వారి ఆత్మవిశ్వాసం ప్రపంచానికే ఆదర్శమన్న ప్రధాని
- అంతరిక్ష రంగంలో 300కు పైగా స్టార్టప్‌ల ఏర్పాటు
- దేశంలో 1.5 లక్షల స్టార్టప్‌లతో మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్
- యాప్‌ల నుంచి డీప్-టెక్ వైపు యువత అడుగులు

**హైదరాబాద్ పెన్ పవర్:**భారత యువత, ముఖ్యంగా జెన్–జెడ్ తరం వారి ఆత్మవిశ్వాసం, సామర్థ్యం ప్రపంచానికే ఆదర్శమని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వారి సానుకూల దృక్పథం, సృజనాత్మకత ప్రపంచ యువతకు ఒక బెంచ్‌మార్క్‌ను నిర్దేశించగలవని ఆయన అన్నారు. గురువారం భారత అంతరిక్ష స్టార్టప్ 'స్కైరూట్'కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్‌ను, సంస్థ తొలి ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్–I'ను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆవిష్కరించిన సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా

వివరాలు 2లో..




## ఫోన్ ట్యాపింగ్ కేసు... కేసీఆర్ ఓఎస్‌డీని విచారించిన సిట్

- ఫోన్ ట్యాపింగ్ కేసులో వేగం పెంచిన సిట్ అధికారులు
- మాజీ ఓఎస్‌డీ రాజశేఖర్ రెడ్డిని విచారించిన ప్రత్యేక దర్యాప్తు బృందం
- జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో రెండు గంటల పాటు కొనసాగిన విచారణ
- కొత్త సీపీ సజ్జనార్ ఆదేశాలతో దర్యాప్తును ముమ్మరం చేసిన పోలీసులు
- కీలక నిందితుడి రిమాండ్ రిపోర్టు ఆధారంగా మరికొందరిని ప్రశ్నించే అవకాశం

వివరాలు 2లో..



## నల్లచెరువులో ఆక్రమణలను మేం తొలగించలేదు... వారే వెళ్లిపోయారు



- కూకట్‌పల్లి నల్లచెరువు వివాదం.. కబ్జాదారుల పనేనన్న హైడ్రా
- సర్వే నంబర్ 176లో ఖాళీ.. 180 పేరుతో కబ్జాకు యత్నం!
- క్లారిటీ ఇచ్చిన హైడ్రా

వివరాలు 2లో..

**హైదరాబాద్ పెన్ పవర్:**కూకట్‌పల్లి నల్లచెరువు వద్ద బుధవారం తాము ఎలాంటి ఆక్రమణలను తొలగించలేదని హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హైడ్రా) స్పష్టం చేసింది.

## ఎడిటర్ వ్యూ

# అమరావతికి చట్టబద్ధతుఅనిశ్చితి నుండి భవిష్యత్తు నిర్మాణంకు

అమరావతి రాజధాని ప్రశ్న ఆంధ్రప్రదేశ్ ప్రజలను ఎంతకాలం వెంటాడిందో చెప్పడం కష్టం. రాజకీయాల అస్తవ్యస్త గమనంలో, ప్రజల ఆశలుఆందోళనలుఅసహనాలుఅనిశ్చితి అన్నీ కలిసిపోయి ఒక భావోద్వేగ తుఫానుగా మారిన విషయం అందరికీ తెలిసిందే. రాజధాని అంటే కేవలం ఒక ప్రదేశం కాదుబీ అది ఆ రాష్ట్ర పునర్నిర్మాణ యాత్రకు తొలి అడుగు, ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక, భవిష్యత్ తరాలకు ఇచ్చే హామీ. ఈ నేపథ్యంలో ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు చేపట్టిన చర్యలు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లోకంలో కొత్త వెలుగుదీపంలా మెరవడం సహజం.

**అయోమయానికి తెరదించే చట్టబద్ధత**

డిసెంబర్ పార్లమెంటు సమావేశాల్లో "అమరావతి రాజధాని బిల్లు" ప్రవేశపెట్టబడబోతున్నది అన్న సంకేతాలు రాష్ట్రవ్యాప్తంగా ఆశ కిరణాలను విస్తరించాయి. ఎన్నేళ్లుగా కొనసాగుతున్న అనిశ్చితి వాతావరణయిపెట్టుబడిదారుల్లో అభద్రతురైతుల్లో భయంయిప్రజల్లో కలత ఇవన్నీ చట్టపరమైన రక్షణ రూపంలో తొలగిపోయే అవకాశం కనిపిస్తోంది. శాశ్వత రాజధాని చట్టబద్ధత పొందడం అనేది కేవలం పరిపాలనా నిర్ణయం కాదుబీ అది ప్రజల మనోవ్యథలకు ఓదార్పు, వారి నమ్మకానికి మళ్ళీ బలమిచ్చే రాజకీయ నీతి.

**రైతుల త్యాగాలకు గౌరవం**

అమరావతి పేరును ప్రస్తావించినప్పుడు తొలి గుర్తుకు వచ్చేది రైతులే. తమ భూములను వ్యక్తిగత ఆస్తిగా కాక, రాష్ట్ర నిర్మాణానికి పునాది రాయిగా సమర్పించిన వారు ఏం అనుభవించారో ఆకాశానికే తెలుసు. మూడు రాజధానుల ప్రతిపాదన వారి త్యాగాలను ప్రశ్నార్థకంలో నిలబెట్టి, ఆశల్ని మబ్బులా చుట్టేసింది. అయినా వారు వెనుకడుగు వేయలేదు. ప్రజాస్వామ్యంలో "అధికారమే కాదుఅధికారం తీసుకునే నీతీ ఉండాలి" అనే భావాన్ని

**వారి పోరాటం గుర్తు చేసింది.**

అమరావతి బిల్లుతో కేంద్రం వారి త్యాగాలకు చట్టరూపం ఇస్తోంది. ఇది రైతుల విజయమే కాదుబీ రాష్ట్ర ఆత్మ విశ్వాసం తిరిగి పుట్టుకొస్తున్న క్షణం.

**రాజకీయ స్థిరత్వానికి చట్టమే బలమైన అండ**

గత దశాబ్దం ఏపీలో పెట్టుబడులకు అత్యంత గండికొట్టిన అంశం 'రాజధాని మార్పు' అనే పదమే. దాని ప్రభావం పరిశ్రమల నుంచి విద్యాసంస్థల వరకు ప్రతి రంగాన్ని తాకింది. రాష్ట్రానికి ఎంచుకున్న దారి ఎప్పుడైనా ఒక రాజకీయ నిర్ణయంతో మారిపోతుందన్న భయం నిరుద్యోగం, పెట్టుబడుల కొరత, అవిశ్వాసయిఅన్నింటికి దారితీసింది.

**ఈ నేపథ్యంలో అమరావతికి చట్టబద్ధత ఇవ్వడం అనేది:**

- పరిపాలనకు స్థిరత్వం
- పెట్టుబడిదారులకు భరోసా
- రాష్ట్రానికి దీర్ఘకాల దృష్టి
- అభివృద్ధికి వేగం

అని చెప్పాలి.

**అరుదైన కానీ అత్యవసరమైన చట్ట గుర్తింపు**

దేశ చరిత్రలో ఇప్పటివరకు ఏ రాష్ట్ర రాజధానికీ ప్రత్యేక చట్టబద్ధ గుర్తింపు ఇవ్వలేదు. అమరావతికి ఆ గౌరవం దక్కబోతున్నది అంటే అది కేవలం రాజ్యపాలనా విషయం కాదు

ఇది ప్రజాబలాన్ని, రైతుల నిబద్ధతను, రాష్ట్ర ఆత్మస్థైర్యాన్ని గుర్తించిన నిర్ణయం.

**ఇది రాజధానికి "శాశ్వత బీమా".**

ఇది భవిష్యత్తు రాజకీయాలు రాజధానిని వాడుకునే అవకాశం లేకుండా చేసే న్యాయరక్షణ.

**విమర్శలను ఎదుర్కొనే వాస్తవం**

అమరావతి చట్టబద్ధతపై కొందరు ప్రశ్నలు లేవనెత్తుతారు.
"రాష్ట్రాలకు స్వతంత్రాధికారం దెబ్బతింటుందా?"
"భవిష్యత్తులో మార్పులు అసాధ్యమవుతాయా?"
"ఇది రాజకీయ ప్రయోజనాల కోసమా?"
అయితే ఈ ప్రశ్నలన్నింటినీ మించి నిలబడేది ఒక వాస్తవయి
అమరావతి నిర్మాణం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు అవసరమైన శాశ్వత పెట్టుబడి.రాజకీయ ప్రయోగాల నష్టాలు ఏపీలో ఇప్పటికే స్పష్టంగా కనిపించాయి. ఆ ప్రయోగాల పునరావృతాన్ని నిరోధించడం ప్రజాస్వామ్య రక్షణకు తప్పనిసరి.

**కేంద్రరాష్ట్ర సమన్వయంతో పునర్జన్మ**

టిడిపి – ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం అమరావతి భవితవ్యాన్ని మళ్లీ స్థిరపరిచింది. సిఆర్డిఏ నుంచి కేంద్రానికి పంపిన వివరాలు, అటార్నీ జనరల్ నివేదిక, న్యాయశాఖ–హోం శాఖ పరిశీలనలు, క్యాబినెట్ ఆమోద ప్రక్రియఇవి అన్నీ కేంద్రం ఈ విషయంలో చూపుతున్న అత్యంత శ్రద్ధకు నిదర్శనం.

**పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందిన రోజు**

అది కేవలం చట్టం ఆమోదం మాత్రమే కాదు.
అది ఆంధ్రప్రదేశ్‌కు రాజకీయ స్థిరత్వం పునర్నిర్మాణం,
అమరావతి రైతుల పోరాటానికి సంఘటనాత్మక గౌరవం,
మొత్తం రాష్ట్రానికి అభివృద్ధి కొత్త అధ్యాయం.

**చివరిగా అమరావతికలల నుండి నిజ జీవితానికి సంబంధించిన అంశం**

అనిశ్చితి ఎన్నాళ్ళు ఎగసిపడినా, ఆశ అనే వెలుగు చివరికి విజయం సాధిస్తుంది.
అమరావతికి చట్టబద్ధత ఇవ్వడం ఆంధ్రప్రదేశ్‌కు కేవలం శుభవార్త కాదు.
ఇది రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టే ప్రజాస్వామ్య విజయం.
కలతను తొలగించి, కలను నిజం చేసే చారిత్రాత్మక తీర్పు.
అమరావతి ఇక వివాదం కాదు
ఎప్పటికీ నిలిచే రాజధాని.
ఇక సందిగ్ధం కాదు
భవిష్యత్ తరాలకు అందే సమగ్ర హామీ.
ఈ నిర్ణయం ఒక ప్రాంతానికి మాత్రమే కాదు, ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవానికి ప్రజలకు కూడా...

# నల్లచెరువులో ఆక్రమణలను మేం తొలగించలేదు... వారే వెళ్లిపోయారు

చెరువు భూమిని కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, పేదల గుడిసెలంటూ తప్పుడు ప్రచారం చేస్తూ గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించింది. హైడ్రా అధికారుల కథనం ప్రకారం... చెరువు పూర్తిస్థాయి నీటిమట్టం (ఎఫ్‌టీఎల్) పరిధిలోకి వచ్చే సర్వే నంబర్ 176లో చెత్త సేకరించేవారు, స్క్రాప్ వ్యాపారులు తాత్కాలిక షెడ్లు వేసుకున్నారు. చెరువు ప్రాంతాన్ని ఖాళీ చేయాలని వారిని కోరగా, రెండు మూడు రోజుల క్రితమే వారు స్వచ్ఛందంగా తమ షెడ్లను తొలగించుకుని వెళ్లిపోయారు. అయితే, ఈ స్థలాన్ని ఆక్రమించుకోవాలని చూస్తున్న కొందరు కబ్జాదారులు.. సర్వే నంబర్ 180 పేరుతో ఇప్పుడు కొత్త వివాదాన్ని తెరపైకి తెచ్చారు. గతంలో ఇక్కడ ఉన్నవారి నుంచి అద్దెలు వసూలు చేసిన వారే, ఇప్పుడు వారిని అడ్డం పెట్టుకుని భూమిని కొట్టేయాలని చూస్తున్నారని హైడ్రా ఆరోపించింది. ఈ వ్యవహారంపై కొందరు హైకోర్టును కూడా ఆశ్రయించి, సర్వే నంబర్ 180 కింద తమకు నష్టపరిహారం కావాలని కోరారు. అయితే, తాము ఖాళీ చేయిస్తున్నది సర్వే నంబర్ 176 అని, చెరువులో చెత్త వేయడం వల్ల నీరు కలుషితమవుతోందని హైడ్రా కోర్టుకు వివరించింది.దీనిపై స్పందించిన న్యాయస్థానం.. సర్వే నంబర్లను సరిచూసి, నోటీసులు ఇచ్చి ఖాళీ చేయించాలని సూచించినట్లు అధికారులు తెలిపారు. అసలైన నివాసితులు వెళ్లిపోయిన తర్వాత, కబ్జాదారులు చేస్తున్న చివరి ప్రయత్నమే ఈ గందరగోళమని హైడ్రా స్పష్టం చేసింది.

# హైదరాబాద్ ను పొల్యూషన్ నుంచి కాపాడేందుకే హిల్ట్ పాలసీ..

## ప్రతిపక్షాలవి దుష్ప్రచారం

- మొదటి పేజి తరువాయి

మీడియాతో మాట్లాడిన మంత్రి ఉత్తమ్. హైదరాబాద్ ను పొల్యూషన్ ఫ్రీ చేయడం కోసమే పాలసీ తెచ్చాం. ఢిల్లీలో ప్రమాదకర స్థాయికి పొల్యూషన్ చేరింది. ఢిల్లీ పరిస్థితి మనకు రాకూడదనే కొత్త ఇండస్ట్రియల్ పాలసీ పారిశ్రామిక వేత్తలను ఎంకరేజ్ చేయడానికి ఇన్సెంటీవలు ఇస్తున్నాం. కాలుష్య పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు పంపేందుకే చర్యలు. కాంగ్రెస్ ఏం చేసినా బీఆర్ఎస్ బురద జల్లేందుకు ప్రయత్నాలు చేస్తోంది. పాలసీ అర్థం కాక చేస్తున్నారో ఎందుకు చేస్తున్నారో అర్థం కావట్లేదు. ఓ పెద్దమనిషి తాము అధికారంలోకి వస్తే పాలసీ రద్దు చేస్తామంటున్నారు. వారు అధికారంలోకి వచ్చేది లేదు సచ్చేది లేదు. విద్యుత్ ప్లాంట్ల ఇష్యూలో అసలు అవినీతి జరగలేదు.

**ఏంటి హిల్స్ పాలసీ**

హైదరాబాద్ సిటీ లోపల ఉన్న కాలుష్యకారక, ఔట్‌డేటెడ్‌టెక్నాలజీతో నడుస్తున్న పరిశ్రమలను ఔటర్‌రింగ్‌రోడ్(ఓఆర్ఆర్) అవతలకు తరలించేందుకు సర్కారు కసరత్తు ప్రారంభించింది. బాలానగర్, కాటేదాన్, కూకట్‌పల్లి, ఉప్పల్, జీడిమెట్ల, చర్లపల్లి తదితర 22 ఇండస్ట్రియల్‌ఏరియాల్లోని భూములను ఇతర అవసరాలకు వాడుకునేలా కొత్త పాలసీ తీసుకొచ్చింది. ఇందుకోసం హైదరాబాద్‌ఇండస్ట్రియల్ ల్యాండ్స్‌ట్రాన్స్‌ఫర్మేషన్‌పాలసీ (హెచ్‌ఐఎల్‌టీపీ)ని అమలు చేయనుంది. ఈ మేరకు శనివారం ఇండస్ట్రీస్, కామర్స్‌డిపార్ట్‌మెంట్‌ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం 22 ఇండస్ట్రియల్ ఏరియాల్లోని 9,292.53 ఎకరాల భూములను ఇతర అవసరాలకు వాడుకునేందుకు మార్చుకునేలా అవకాశం కల్పించింది. ఈ మొత్తం భూముల్లో నిర్మాణాలు చేపట్టినవి (ప్లాటెడ్) 4,740.14 ఎకరాలు అని పేర్కొంది.

# ఫోన్ ట్యాపింగ్ కేసు... కేసీఆర్ ఓఎస్‌డీని విచారించిన సిట్

- మొదటి పేజి తరువాయి

తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు మళ్లీ వేగం పుంజుకుంది. ఈ కేసు విచారణలో భాగంగా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) గురువారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యక్తిగత సహాయకుడిగా (ఓఎస్‌డీ) పనిచేసిన రాజశేఖర్ రెడ్డిని ప్రశ్నించింది. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సుమారు రెండు గంటల పాటు జరిగిన ఈ విచారణలో అధికారులు కీలక సమాచారం రాబట్టినట్లు తెలుస్తోంది.హైదరాబాద్ నూతన పోలీస్ కమిషనర్‌గా సజ్జనార్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఈ కేసుపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి, దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అత్యంత కీలకంగా వ్యవహరించిన రాజశేఖర్ రెడ్డిని సిట్ విచారణకు పిలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ‌త బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ విభాగం ద్వారా రాజకీయ ప్రత్యర్థులు, వ్యాపారవేత్తలు, మీడియా ప్రతినిధుల ఫోన్లను అక్రమంగా ట్యాప్ చేశారన్నది ప్రధాన ఆరోపణ. ఈ కేసులో ఇప్పటికే పలువురు పోలీసు అధికారులను సస్పెండ్ చేయగా, కీలక నిందితుడిగా ఉన్న మాజీ అధికారి రాధాకిషన్ రావును అరెస్టు చేశారు. 'బీఆర్ఎస్ సుప్రీం' ఆదేశాల మేరకే తాము పనిచేశామని రాధాకిషన్ రావు తన రిమాండ్ రిపోర్టులో పేర్కొనడం సంచలనం రేపింది. ఈ క్రమంలోనే కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడైన రాజశేఖర్ రెడ్డిని విచారించడం ద్వారా మరిన్ని వివరాలు రాబట్టాలని సిట్ భావిస్తోంది.

రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన సమాచారం ఆధారంగా ఈ కేసులో మరికొందరు కీలక వ్యక్తులను కూడా సిట్ విచారణకు పిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ దర్యాప్తు ఫలితాలు తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి మార్పులకు దారితీస్తాయోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# 54 మంది చనిపోయిన ఘటన చిన్నదేమీ కాదు

- మొదటి పేజి తరువాయి

విచారించినా పురోగతి ఏది? పేలుడుకు బాధ్యులైన వారిని ఇప్పటివరకు ఎందుకు గుర్తించలేదు?" అని నిలదీసింది. ఇంతటి తీవ్రమైన ఘటనకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయకపోగా, కేవలం డీఎస్పీ స్థాయి అధికారితో దర్యాప్తు చేయించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.కేసు దర్యాప్తు పురోగతిపై పూర్తిస్థాయి నివేదికను వెంటనే సమర్పించాలని అసిస్టెంట్ సొలిసిటర్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణకు దర్యాప్తు అధికారి తప్పనిసరిగా హాజరుకావాలని స్పష్టం చేసింది. దర్యాప్తులో పారదర్శకత లోపించరాదని, వేగంగా పూర్తి చేసి బాధితుల కుటుంబాలకు న్యాయం చేయాలని సూచించింది. అనంతరం, తదుపరి విచారణను డిసెంబర్ 9కి వాయిదా వేసింది.

# పవన్ కల్యాణ్‌వి తెలివితక్కువ మాటలు

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన 'దిష్టి' వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల మధ్య రాజకీయ దుమారం రేపుతున్నాయి. కోనసీమ పచ్చదనానికి తెలంగాణ నేతల దిష్టి తగిలిందన్న పవన్ వ్యాఖ్యలపై తెలంగాణ మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పవన్‌వి తెలివితక్కువ మాటలని, మెదడుకు పనిచెప్పకుండా మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు."మా దిష్టి వాళ్లకు తగలడం కాదు, ఇన్నేళ్లుగా వాళ్ల దిష్టే మా తెలంగాణకు, హైదరాబాద్‌కు తగిలింది" అని జగదీశ్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ప్రతిరోజూ వందలాది మంది ఏపీ నుంచే హైదరాబాద్‌కు వస్తున్నారని, అలాంటప్పుడు తమ దిష్టి ఎలా తగులుతుందని ఆయన ప్రశ్నించారు. ఒకవేళ దిష్టి తగులుతుందని అంత భయంగా ఉంటే, ఓ దిష్టిబొమ్మ పెట్టుకోవాలని, దాన్ని తామేమీ ఆపలేదని వ్యంగ్యంగా అన్నారు. "ఇంత తెలివిలేని వాళ్లు కూడా ఉప ముఖ్యమంత్రులు అవుతున్నారంటే ఆశ్చర్యంగా ఉంది" అంటూ జగదీశ్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు.బుధవారం కోనసీమ జిల్లా రాజోలులో 'పల్లె పండుగ 2.0' కార్యక్రమంలో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పచ్చని కోనసీమకు తెలంగాణ నాయకుల దిష్టి తగిలింది. ఇక్కడి కొబ్బరి చెట్ల పచ్చదనాన్ని చూసే బహుశా వారికి ప్రత్యేక రాష్ట్రం ఆలోచన వచ్చిందేమో" అని వ్యాఖ్యానించారు. నరుడి దిష్టికి రాయి కూడా పగిలిపోతుందని ఆయన పేర్కొన్నారు.పవన్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర చర్చనీయాంశం కాగా, జగదీశ్ రెడ్డి తాజా ప్రతిస్పందనతో రాజకీయ వేడి మరింత పెరిగింది. ఈ మాటల యుద్ధం రెండు రాష్ట్రాల మధ్య ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందోనని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# ఆన్‌లైన్ కంటెంట్‌పై బాధ్యత ఉండాల్సిందే

సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేసే కంటెంట్‌కు ఎవరో ఒకరు తప్పనిసరిగా బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సొంతంగా ఛానల్ ప్రారంభించినంత మాత్రాన ఎవరికీ జవాబుదారీగా ఉండననుకోవడం సరికాదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రముఖ యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియాకు సంబంధించిన ఓ వివాదంపై గురువారం విచారణ సందర్భంగా ఈ కీలక వ్యాఖ్యలు చేసింది.ఓ హాస్య కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తిని తల్లిదండ్రులు, శృంగారంపై అభ్యంతరకర ప్రశ్నలు అడిగిన ఘటనలో రణ్‌వీర్ వివాదాస్పదుడయ్యారు. ఈ కేసు విచారణకు రాగా, ధర్మాసనం పలు కీలక ప్రశ్నలు సంధించింది. "అసభ్యకరమైన కంటెంట్ అప్‌లోడ్ చేస్తే అది వైరల్ అవుతుంది, లక్షల మంది చూస్తారు. దీన్ని ఎలా నియంత్రిస్తారు? దేశ వ్యతిరేక కంటెంట్ పెట్టినప్పుడు దానికి సదరు క్రియేటర్ బాధ్యత వహిస్తారా?" అని కేంద్రాన్ని ప్రశ్నించింది.కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ, ఇది కేవలం అశ్లీలతకు సంబంధించిన అంశం కాదని, యూజర్లు సృష్టించే కంటెంట్‌లోని లోపాలను ఇది ఎత్తిచూపుతోందని అన్నారు. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను వక్రీకరించకూడదని ఆయన పేర్కొన్నారు.వాదనలు విన్న ధర్మాసనం, ఆన్‌లైన్ కంటెంట్‌ను పర్యవేక్షించే వ్యవస్థ ఉన్నప్పటికీ ఇలాంటివి ఎందుకు జరుగుతున్నాయని కేంద్రాన్ని నిలదీసింది. సోషల్ మీడియాలో వినియోగదారులు సృష్టించే కంటెంట్‌ను నియంత్రించేందుకు సరైన నిబంధనలు రూపొందించాలని ఆదేశించింది. ఇందుకు కేంద్రానికి నాలుగు వారాల సమయం ఇచ్చింది.

# బంగాళాఖాతంలో 'దిట్వా' తుపాను...

- మొదటి పేజి తరువాయి

ఈ తుపానుకు 'దిట్వా' అని నామకరణం చేశారు. ప్రపంచ వాతావరణ సంస్థ (%ఔమీ%) సభ్య దేశాల జాబితా ప్రకారం యెమెన్ దేశం ఈ పేరును సూచించింది. యెమెన్‌కు చెందిన సోకోత్రా ద్వీపంలో 'దిట్వా లగూన్' అనే పేరుతో ఒక చాలా ప్రసిద్ధమైన, అందమైన ఉప్పునీటి సరస్సు ఉంది. ఇప్పుడు ఆ ప్రదేశం పేరునే, బంగాళాఖాతంలో ఏర్పడే తుపానుకు పెట్టారు. ప్రస్తుతం సముద్రంలో కేంద్రీకృతమై ఉన్న ఈ వ్యవస్థ మరింత బలపడి తీరం వైపు కదులుతుండటంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.ఈ తుపాను వాయవ్య దిశగా కదులుతూ శ్రీలంక తీరప్రాంతాన్ని దాటి, శనివారం నాటికి ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరితో పాటు దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతం వైపునకు చేరుకుంటుందని భారత వాతావరణ విభాగం (%×వీణ%) అంచనా వేస్తోంది. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, తీరప్రాంత ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తుపాను కదలికలను నిరంతరం గమనిస్తూ, ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేసేందుకు ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ సన్నద్ధమైంది.చెన్నైలోని ప్రాంతీయ వాతావరణ కేంద్రం (%=వీజ%) అంచనాల ప్రకారం, గురువారం దక్షిణ తమిళనాడు, డెల్టా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయి. శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా వర్షపాతం తీవ్రత మరింత పెరగనుంది. ముఖ్యంగా డెల్టా, దాని పరిసర జిల్లాల్లో శుక్రవారం నాడు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. శనివారం నాటికి ఈ వాతావరణ వ్యవస్థ తీరం వెంబడి ఉత్తరం వైపు కదులుతున్న కొద్దీ, ఉత్తర తమిళనాడు జిల్లాల్లోనూ భారీ వర్షాలు నమోదవుతాయని అధికారులు వివరించారు.ఇదిలా ఉండగా, ఈశాన్య ఇండోనేషియా, మలక్కా జలసంధిపై కేంద్రీకృతమైన 'సెన్యార్' అనే మరో తుపాను తూర్పు వైపుగా కదులుతోంది. అయితే ఈ తుపాను వల్ల తమిళనాడుకు గానీ, భారత తీరానికి గానీ ఎలాంటి ముప్పు లేదని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

# ప్రపంచానికే ఆదర్శం మన యువత..

## వారి వల్లే స్టార్టప్ విప్లవం సాధ్యమైంది

- మొదటి పేజి తరువాయి

మోదీ మాట్లాడుతూ... "మన యువత, మన జెన్–జెడ్ ప్రతి రంగంలోని సవాళ్లకు పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నారు. వారి ఆత్మవిశ్వాసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ ఆవిష్కర్తలకు స్ఫూర్తినిస్తుంది" అని తెలిపారు. భారత ప్రభుత్వం అంతరిక్ష రంగాన్ని ప్రైవేటుకు తెరిచినప్పుడు, మన యువత ఆ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుందని ఆయన గుర్తుచేశారు.దేశంలో ప్రైవేట్ అంతరిక్ష విప్లవానికి యువత ఉత్సాహమే కారణమని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం 300కు పైగా స్పేస్ స్టార్టప్‌లు భారత అంతరిక్ష భవిష్యత్తుకు కొత్త ఆశలు కల్పిస్తున్నాయని చెప్పారు. ఈ స్టార్టప్‌లలో చాలా వరకు పరిమిత వనరులతో చిన్న బృందాలుగా ప్రారంభమైనప్పటికీ, ఉన్నత శిఖరాలకు చేరాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నాయని కొనియాడారు.గత దశాబ్ద కాలంలో దేశంలో స్టార్టప్ విప్లవం వచ్చిందని, భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించిందని మోదీ నొక్కిచెప్పారు. దేశంలో 1.5 లక్షలకు పైగా రిజిస్టర్డ్ స్టార్టప్‌లు ఉన్నాయని, ఇవి కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాకుండా చిన్న పట్టణాలు, గ్రామాల నుంచి కూడా పుట్టుకొస్తున్నాయని వివరించారు. ఫిన్‌టెక్, అగ్రిటెక్, హెల్త్‌టెక్ వంటి రంగాలతో పాటు ఇప్పుడు డీప్–టెక్, హార్డ్‌వేర్ ఆవిష్కరణల వైపు కూడా యువత అడుగులు వేస్తోందని ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు.

# రంగంలోకి దళపతి...

**హైదరాబాద్ పెన్ పవర్:**
స్థానిక సమరం తెలంగాణ పొలిటికల్ పిచ్‌ను హీటెక్కిస్తోంది. గ్రామాల్లో పార్టీకి పునాదిగా ఉండే లోకల్ బాడీ పోల్స్‌పై రాజకీయ పార్టీలన్నీ సీరియస్ కాన్సన్‌ట్రేషన్ చేశాయి. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ ఎన్నికలను సీరియస్‌గా తీసుకుంటుంది. బీసీ రిజర్వేషన్లపై అధికార కాంగ్రెస్‌ను ఎండగడుతూనే సర్పంచ్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను గెలుచుకోవాలన్న లక్ష్యంతో ముందుకెళ్తోంది.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్..మాట తప్పి పార్టీపరంగా రిజర్వేషన్లు అంటూ బీసీలకు అన్యాయం చేస్తోందని ప్రజల్లోకి తీసుకెళ్లాలని డిసైడ్ అయ్యింది గులాబీ పార్టీ. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు సహా ఇతర హామీల వైఫల్యాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని నిర్ణయించింది. పరంగా పంచాయతీ ఎలక్షన్స్ ప్లాన్స్ అలా ఉంటే..గులాబీ బాస్ కేసీఆర్..సర్పంచ్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో సర్పంచ్‌లు రోల్ కీలకంగా మారనున్న నేపథ్యలో..సాధ్యమైనంత వరకు బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని భావిస్తున్నారు. అందుకే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో స్వయంగా అధినేత కేసీఆర్ రంగంరోకి దిగబోతున్నారని తెలుస్తోంది.అనారోగ్యంతో పాటు వివిధ కారణాలతో గత రెండేళ్లుగా కేసీఆర్ ఎర్రవెల్లి ఫామ్‌హౌజ్‌లోనే గడుపుతున్నారు. ఒకట్రెండు సార్లు తెలంగాణ భవన్‌కు, చికిత్స కోసం హైదరాబాద్ వచ్చినప్పుడు కొన్ని రోజులు నందినగర్ నివాసంలో ఉన్నారు కేసీఆర్. పార్టీకి సంబంధించి ముఖ్య సమావేశాలు నిర్వహించాల్సి వచ్చినా, నేతలను కలవాల్సి వచ్చినా ఫామ్ హౌజ్‌కే పిలిపించుకుంటున్నారు కేసీఆర్. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా ముఖ్య నేతలంతా కేసీఆర్‌ను కలవాలంటే ఎర్రవల్లికి వెళ్తున్నారుస్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గులాబీ బాస్ కేసీఆర్ నేతలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. డిసెంబర్ మొదటి వారంలో ఎర్రవల్లి



ఫామ్‌హౌస్ నుంచి హైదరాబాద్‌లోని నందినగర్ నివాసానికి రానున్నారని అంటున్నారు. సర్పంచ్ ఎన్నికలు ముగిసే వరకు నందినగర్ నివాసంలోనే ఉంటూ..తెలంగాణ భవన్‌కు వచ్చి వెళ్తారని సమాచారం.జిల్లాల నుంచి కేసీఆర్‌ను కలిసేందుకు వచ్చే వారికి ప్రత్యేకంగా సమయం కేటాయించి సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి కేసీఆర్ తగిన సలహాలు, సూచనలు ఇవ్వనున్నారని తెలంగాణ భవన్ వర్గాలు చెబుతున్నాయి. అధినేత కేసీఆర్ జస్ట్ అలా తెలంగాణ భవన్‌లో ఉంటే పార్టీ నేతలకు, క్యాడర్‌కు బూస్ట్‌ను ఇస్తుందనే చర్చ జరుగుతోంది.అది కచ్చితంగా స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం చూపుతుందని,

పార్టీ బలపరిచిన సర్పంచుల గెలుపుకు ఉపయోగపడుతుందని ముఖ్య నేతలు భావిస్తున్నారు. 2001లో పార్టీ పెట్టాక వచ్చిన మొదటి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలా బలపడ్డారో..అలా ఇప్పుడు గ్రౌండ్ లెవల్‌లో పార్టీ బలోపేతం కోసం సర్పంచ్ ఎన్నికలకు అస్త్రంగా వాడుకునే ప్లాన్ చేస్తున్నారట. మరి నిజంగానే కేసీఆర్ తెలంగాణ భవన్‌కు వస్తారా..కేసీఆర్ తెరమీదకు వస్తే సర్పంచ్ ఎన్నికలపై ఎలాంటి ప్రభావం చూపుతుందనేది వేచి చూడాలి మరి.

# విల్లాల కల్చర్



**హైదరాబాద్ పెన్ పవర్:**
హైదరాబాద్ మహానగరం నలువైపులా విస్తరిస్తోంది. భారీ భవన నిర్మాణాలు పెరిగిపోతున్నాయి. ఫైనాన్షియల్ డిస్ట్రిక్స్‌లో హైరైజ్ బిల్డింగ్స్ సంఖ్య విపరీతంగా పెరిగింది. కోకాపేట, నానక్ రాంగూడ, నార్సింగి, గచ్చిబౌలి ప్రాంతాల్లో భూముల ధరలు భారీగా పెరిగాయి. రాయదుర్గంలో ఎకరా 177 కోట్ల రూపాయలు పలికింది. సాఫ్ట్‌వేర్ కంపెనీలకు కూత వేటు దూరంలో ఉన్న ఈ ప్రాంతమంతా అద్దాల మేడలతో రంగుల ప్రపంచంగా మారిపోయింది. విద్యుత్ కాంతులతో మెరిసిపోతుంది. కాస్ట్‌లీ ఏరియాలో లగ్జరీ అపార్ట్‌మెంట్స్‌కు భారీగా డిమాండ్ ఉంది. టెకీలు.. తమ కార్యాలయాలకు దగ్గరలో ఉండే విధంగా ఇళ్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. అవుటర్ రింగ్ రోడ్డు పక్కనే ఉండటం, ఆఫీస్‌కు దగ్గరలో ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చూసుకుంటున్నారు. లగ్జరీ అపార్ట్‌మెంట్స్‌కు క్రేజ్ పెరిగిందని.. దీంతో వీటి అమ్మకాల సంఖ్య పెరిగిందని వ్యాపారులు చెబుతున్నారు.మరోవైపు విల్లాల కల్చర్ కూడా పెరిగిపోయింది. విల్లా అనేది స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. అయితే పది కోట్ల రూపాయల వరకు వెచ్చించి విల్లాలను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. కనెక్టివిటీ ఉంటే చాలు ఎంత దూరమైన వెళ్లి విల్లా కొనుగోలు చేయాలని భావిస్తున్నారు. కాలుష్య భూతానికి దూరంగా విల్లాల్లో విలాసవంతంగా జీవించేందుకు హైదరాబాదీలు మక్కువ చూపిస్తున్నారు. ఆఫీస్‌లకు దగ్గరగా ఉండాలని కోరుకునేవారు తప్పనిసరి పరిస్థితుల్లో లగ్జరీ అపార్ట్‌మెంట్స్ చూస్తున్నారు. శంషాబాద్, కిస్మత్‌పూర్, కొంపల్లి ప్రాంతాల్లో విల్లాల నిర్మాణాలు పెరిగిపోయాయి. డిమాండ్ మేరకే నిర్మాణాలు కొనసాగుతున్నాయని రియాల్టర్లు చెబుతున్నారు. విల్లాలు, అపార్ట్‌మెంట్స్ అమ్మకాల్లో దేని డిమాండ్ దానికే ఉందని నిపుణులు చెబుతున్నారు.

# పల్లెల్లో ప్రారంభమైన మొదలైన సందడి
# గ్రామాల్లో వేడెక్కిన రాజకీయాలు..

**హైదరాబాద్ పెన్ పవర్:**
రంగారెడ్డి జిల్లాలో ఎన్ని రోజులు వేచి చూసిన సందర్భం రానే వచ్చింది. స్థానిక సంస్థల్లో యుద్ధానికి తెరలేచింది. గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలు రావడం తో పల్లెలు వేడెక్కాయి. పల్లెల్లో మద్యం ఏరులై పారను%శీ%ది. అభ్యర్థులను ఇప్పటికే ఓటర్లు మద్యం డబ్బుల విషయమై ఫోన్లు చేసి అభ్యర్థులను ఇప్పటికే ఓటర్లు మద్యం డబ్బుల విషయమై ఫోన్లు చేసి మా ఇంట్లో ఇన్ని ఓట్లు ఉన్నాయి అంటూ మచ్చిగా చేసుకుంటున్నారు. రంగారెడ్డి జిల్లాలో ఎన్ని రోజులు వేచి చూసిన సందర్భం రానే వచ్చింది.స్థానిక సంస్థల్లో యుద్ధానికి తెరలేచింది. గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. దీంతో రంగారెడ్డి జిల్లాలో ప్రతి గ్రామంలో ఎన్నికల జోష్ కనిపిస్తుంది. రంగారెడ్డి జిల్లాలో జిల్లా కలెక్టర్ ధపాల వారిగా పంచాయతీ, వార్టుల రిజర్వేషన్ విడుదల చేశారు.ఆయా రిజర్వేషన్ ప్రకారంగా పోటీ చేసేందుకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు సిద్ధమవుతు న్నారు. ఇప్పటికే అధికార పార్టీ నేతలు ఎన్నికల్లో గెలిచేందుకు వ్యూహాలను సిద్ధం చేసుకున్నారు. బీసీ, ఎస్టీ, ఎస్సీ, జనరల్ స్థానాలకు పోటీలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని రాజకీయ నాయకులు విశ్లేషణ చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లాలో 526 పంచాయితీలు, 4668 వార్టులకు ఎన్నికలు మూడు విడతలో జరిగనున్నాయి.తొలి విడుత నవంబర్ 27 నుంచి నామినేషన్లు, పోలింగ్, ఫలితాలు డిసెంబర్ 11, రెండో విడత నవంబర్ 30 నుంచి నామినేషన్లు, డిసెంబర్ 14 పోలింగ్, ఫలితాలు, మూడో విడత డిసెంబర్ 3 నుంచి నామినేషన్లు, డిసెంబర్ 17 పోలింగ్, ఫలితాలు ఉండవున్నాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో జిల్లాలో సోమవారం నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది.రంగారెడ్డి జిల్లాలో రాజకీయాలు వేడెక్కాయి. 42 శాతం బీసీ రిజర్వేషన్ ప్రకారంగా కేటాయించిన స్థానాల్లో పోటీ చేసేందుకు వివిధ రాజకీయ పార్టీల నేతలు ప్రయత్నాలు చేశారు. అయితే మారిన పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం 50 శాతం రిజర్వేషన్లు అమలు చేశారు. దీంతో రిజర్వేషన్ లు తరుమారు కావడంతో జనరల్ స్థానాల్లో కూడా బిసి వర్గాలు పోటీకి రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ అయా నియోజకవర్గం ఉన్న ఎమ్మెల్యేలు ఎవరెవరిని పోటీలో నిలపలని ఆలోచన చేస్తున్నారు. జిల్లా లోని చేవెళ్ల, షాద్‌నగర్, ఆమనగల్లు ( కల్వకుర్తి), మహేశ్వరం, రాజేంద్రనగర్, ఇబ్రహీంపట్నం తదితర నియోజకవర్గంలో 526 పంచాయతీలు,




4668 వార్డు లను కైవసం చేసుకోవడానికి పార్టీ లు సిద్ధం అవుతున్నాయి.వీటి పరిధిలో 4682 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు.ఆయా నియోజకవర్గంలో అధికార పార్టీనేతలు గెలుపు ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. దానికి తోడు ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో బీజేపీ, ఇతర పార్టీలు కలిసి పోటీ చేస్తున్నారో.. లేదో ఇంకా స్పష్టత రాలేదు. ఇప్పటికే ఆయా నియోజకవర్గంలో సర్పంచ్ అభ్యర్థులను ఎంపిక చేశారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో పైచేయి వివిధ పార్టీలు సాధించేందుకు సిద్ధమయ్యారు.ప్రజలు ఎప్పుడు ఎప్పుడా అని ఎదురు చూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు సమయం దగ్గరపడుతున్న తరుణంలో గ్రామాల్లో ఎక్కడ చూసినా ఎన్నికల వాతావరణం కనిపిస్తోంది. గెలుపు గుర్రాలను బరిలో దింపేందుకు ప్రధాన పార్టీలు పావులు కదుపుతున్నాయి.రిజర్వేషన్ మాట పక్కన పెడితే ఈ సారి ఏది ఏమైనా మనం అనుకున్న అభ్యర్థి గెలుపు కోసమే పని చేయాలని రహస్య ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈసారి ప్రధాన పార్టీలకు ఎవరికి మద్దతు ఇస్తే వారిదే విజయం పొందే అవకాశాలను పార్టీలు, కొంతమంది అభ్యర్థులు చక్రం తిప్పనున్నారు.

**42 శాతం అమలుకు ప్రతిపాదన..**
తెలంగాణలో మొత్తం 12,735 గ్రామ పంచాయతీలకు బీసీలకు కేటాయించిన రిజర్వేషన్ల సంఖ్య కేవలం 2,176 మాత్రమే. అంటే 17.08% రిజర్వేషన్లు అమలు కావడం జరిగింది. కొన్ని జిల్లాలలో తీవ్ర వైవిధ్యంతో, భద్రాద్రి జిల్లాలో అతి తక్కువగా బీసీలకూ ఒక్క రిజర్వేషన్ కేటాయింపులు లేవు. మరోవైపు సిద్దిపేట జిల్లా 508 స్థానాలకు 136 కేటాయించారు. గత ఎన్నికలలో బీసీలకు 20% రిజర్వేషన్లు ఉన్నా, రొటేషన్ల వల్ల ఈసారి సంఖ్య తగ్గడం జరిగింది.ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని చాలా ప్రతిపాదనలు చేసినప్పటికీ, కోర్టు కేసులు వలన ఇప్పటివరకు ఈ రిజర్వేషన్ల అమలు నిలిపివేయాల్సి వచ్చింది. తెలంగాణ హైకోర్టు ప్రభుత్వం జారీ చేసిన 42% రిజర్వేషన్ ఆర్డర్ ను నిలిపివేసింది, కారణంగా ఇది 50% సుప్రీంకోర్టు నిర్ణయాన్ని మించిపోతుందని వాదనలు వినిపించాయి, మొత్తం రిజర్వేషన్ల శాతం 67% కు చేరువైందని తెలిపింది. ఈ సమస్యలు ఇంకా తీర్చలేకపోయాయి. ఇదే సమయంలో, ప్రభుత్వం దీనిని ప్రత్యేక జీవోల ద్వారా అమలు చేయాలని యత్నిస్తోంది, కానీ చట్టబద్ధమైన అనుమతులు ఇంకా గవర్నర్ మరియు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. ఇలాంటి పరిస్థితులు బీసీ పదవుల కేటాయింపులో స్పష్టత లేకపోవడం, వారి రాజకీయ ప్రవేశాన్ని నిరోధించడంతో కూడా తీసుకున్నవి. ఇదే సమయంలో స్థానిక సంస్థల రాజకీయ స్వరూపంలో, సామాజిక న్యాయం విషయంలో ఈ వివాదాలు పెద్దగా ప్రతిఫలిస్తున్నాయి.

## రైతు పండించే ప్రతి గింజ రాష్ట్రానికి బలం!

**హైదరాబాద్ పెన్ పవర్:** మండలంలోని యనగండ్ల గ్రామంలో ఎంపీటీసీ తిమ్మలమ్మ ఏర్పాటుచేసిన "రైతన్నా మీకోసం" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బోయ చంద్రశేఖర్ పాల్గొన్నారు.గ్రామంలో రైతుల ఇళ్లకు తిరిగి కూటమి ప్రభుత్వ పాలన గురించి, అన్నదాత సుఖీభవ పథకాల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతులు పండించే ప్రతి పంట, ప్రతి గింజ మన రాష్ట్రానికి బలం. రైతులు ఈ రాష్ట్రానికి నిజమైన సంరక్షకులు. రానున్న ఐదు సంవత్సరాల కాలంలో రైతును రాజును చేసేందుకు పంచ సూత్రాల లక్ష్యంతో పని చేస్తున్న మన కూటమి ప్రభుత్వం.రాష్ట్రంలో ఎన్నో ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ మన ముఖ్యమంత్రివర్యులు శ్రీ.నారా చంద్రబాబునాయుడు, రైతులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రెండు విడతలను కేంద్ర ప్రభుత్వంతో కలిపి డబ్బులు వేయడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ సిబ్బంది, క్లస్టర్ ఇంచార్జీలు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు,రైతులు పాల్గొనడం జరిగింది.

## శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు సమీక్షించిన ఎంపీ గురుమూర్తి

**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్‌లో రూ.50 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి గురువారం పరిశీలించారు. స్టేషన్‌లో మొదటి దశలో జరుగుతున్న పనుల పురోగతిని ఆయన తనిఖీ చేశారు.పాత ఎల్‌సీ గేట్ నెం. 28 వద్ద అండర్‌పాస్ మూసివేయడంతో అక్కడ అండర్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా, వారి అభ్యర్థనను రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. స్టేషన్‌లో తాగునీటి వసతి, సైన్‌బోర్డులు, ఇతర మౌలిక వసతులపై ఎంపీ ప్రత్యేకంగా ఆరాతీశారు. తాగునీరు సక్రమంగా అందుబాటులో ఉండేలా చూడాలని, స్టేషన్‌లో సైన్‌బోర్డులు సరిగా లేవని గమనించి వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. శ్రీకాళహస్తి ఆలయ ఈఓతో మాట్లాడిన ఎంపీ, రైల్వే స్టేషన్‌లో ఉన్న సమాచార కేంద్రంలో భక్తులకు 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఆలయ సేవలకు సంబంధించిన వివరాలను రైల్వే స్టేషన్ ఆవరణలో ఒక డిజిటల్ బోర్డు ద్వారా ప్రదర్శించేలా వెంటనే ఏర్పాట్లు చేయాలని సూచించారు. శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ ద్వారా గతంలో నడుస్తున్న గుంటూరు%-%తిరుపతి ప్యాసింజర్, గూడూరు%-%తిరుపతి ప్యాసింజర్, చెన్నై%-%రేణిగుంట%-%నెల్లూరు మెమూ ప్యాసింజర్ వంటి రైళ్లు కోవిడ్ అనంతరం నిలిపివేశారని స్థానిక నాయకులు, ప్రయాణికులు ఎంపీకి విన్నవించారు. ప్రస్తుతం రేణిగుంట%-%గూడూరు, గూడూరు%-%రేణిగుంట ప్యాసింజర్ రైళ్లు మాత్రమే నడుస్తున్నందున నిలిపివేసిన ప్యాసింజర్ రైళ్ల పునరుద్ధరణ కోసం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ మొదటి దశ అభివృద్ధి పనులు మే 26 నాటికి పూర్తికానున్నాయని స్టేషన్ మాస్టర్ ఈ సందర్భంగా ఎంపీకి తెలిపారు. శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తామని ఎంపీ గురుమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనకాపల్లి ఎమ్మార్వో ఆఫీస్ లో ఏసీబీ దాడులు

**అనకాపల్లి: పెన్ పవర్:** అనకాపల్లి ఎమ్మార్వో కార్యాలయం పై ఏసీబీ దాడులు చేసింది. అనకాపల్లి మండలం మారేడుపూడి విఆర్ఓ సూర్యనారాయణ నుఏసీబీ అధికారులు పట్టుకున్నారు. సంబంధిత బాధితుడు ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు నిఘ వేసారు. మారేడుపూడి గ్రామం వ్యవసాయ భూమి ముటేషన్ కొరకు 30 వేల లంచం డిమాండ్ చేసాడు సూర్యనారాయణ.. 20000 రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు.

## గుంటూరు డీసీసీబీలో భారీ రుణాల కుంభకోణం

**హైదరాబాద్ పెన్ పవర్:** గుంటూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డీసీసీబీ)లో వ్యవసాయ రుణాల మంజూరులో భారీ అవకతవకలు జరిగాయని విచారణ కమిటీ తేల్చడంతో, ఇద్దరు జనరల్ మేనేజర్లు, మాజీ సీఈఓ సహా పలువురు అధికారులను సస్పెండ్ చేశారు. బాధ్యులపై సివిల్, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.
విచారణ ప్రకారం, డీసీసీబీ నల్లపాడు బ్రాంచ్ నుంచే గత వైఎస్ఆర్సీపీ పాలన కాలంలో నకిలీ వ్యక్తులు, అస్తిత్వంలేని సంఘాలకు రూ.22 కోట్లు అక్రమంగా విడుదలైనట్లు తేలింది. మొత్తం మీద ఒక్క బ్రాంచ్ నుంచే రూ.100 కోట్లకుపైగా రుణాలు మంజూరు కావడం సంచలనంగా మారింది.ఈ అక్రమాలపై డివిజనల్ కోఆపరేటివ్ అధికారుల విచారణలో, అప్పటి బ్యాంక్ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం ప్రధాన కారణమని నివేదికలో పేర్కొన్నారు. దీని ఆధారంగా జిల్లా కలెక్టర్ తక్షణమే శిక్షా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.దీనితో, బ్యాంక్ పాలన బాధ్యతలు చేపట్టిన మక్కెన మల్లికార్జున రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో, మాజీ సీఈఓ బి. కృష్ణవేణి, జనరల్ మేనేజర్ చ. అజయ్ కిషోర్‌లను సస్పెండ్ చేస్తూ తీర్మానం చేశారు. ఇప్పటికే నల్లపాడు బ్రాంచ్ చీఫ్ మేనేజర్ అరుణ సస్పెన్షన్‌లో ఉన్నారు. అవకతవకలకు పాల్పడిన వారిపై 796 మందికి సివిల్ కేసులు, 186 మందికి క్రిమినల్ కేసులు పెట్టాలని నిర్ణయించారు. అదనంగా 27 మంది ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోనున్నారు. వీరిలో డీసీసీబీ ఉద్యోగులు 10 మంది, డీఆర్డీఏ ఉద్యోగులు 6 మంది, మేప్మా సిబ్బంది 11 మంది ఉన్నారు.

## హెచ్ ఎండీఏ లేఔట్లకు 100 కోట్లు దాటేసింది

**పెహైదరాబాద్ పెన్ పవర్:**అప్పట్లో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నియో పోలిస్ ప్రాంతంలో హెచ్‌ఎండిఏ అభివృద్ధి చేసిన లే అవుట్లను వేలం వేస్తే ఎకరం 100 కోట్లు పలికింది. అప్పట్లో దానిని తమ ప్రభుత్వం గొప్పతనానికి నిదర్శనమని గులాబీ పార్టీ పేర్కొంది. తన కరపత్రిక నమస్తే తెలంగాణలో బీభత్సంగా రాసుకుంది.. అంతేకాదు అధికారం పైన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పడిపోయిందని.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రా అనే వ్యవస్థ వల్ల సర్వం నాశనం అయిందని శోకాలు పెట్టింది. కానీ ఇప్పుడు గులాబీ పార్టీ అధికారంలో ఉన్న దాని కంటే ఇంకా ఎక్కువకే భూములు అమ్ముడుపోతున్నాయి. కోకాపేట ప్రాంతంలో హెచ్‌ఎండిఏ అభివృద్ధి చేసిన భూములను వేలం వేస్తే ఎకరం ధర 137 కోట్లు పలికింది.కోకాపేట ప్రాంతంలో ఎకరం 137 కోట్లు పలకడం హై ఎండ్ ప్రైస్ అని రియల్ ఎస్టేట్ నిపుణులు చెబుతున్నారు. ఊహించిన విధంగా భూములకు డిమాండ్ ఉండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని వారు అంటున్నారు. కోకాపేట ఒకప్పుడు బయటి ప్రాంతంగా ఉండేది.. అయితే బాహ్యవలయ రహదారి వల్ల ఒక్కసారిగా ఈ ప్రాంతానికి డిమాండ్ పెరిగింది.. అనేక కమర్షియల్ ప్రాజెక్టులు ఈ ప్రాంతానికి వచ్చాయి.. అందువల్లే ఇక్కడి భూములకు విపరీతమైన డిమాండ్ పెరిగింది. అందువల్లే బిడ్డర్లు పోటీపడి భూములను సొంతం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.. అందువల్లే ఈ స్థాయిలో ధరలు పెరుగుతున్నాయిహైటెక్ సిటీకి దగ్గరగా ఉండటం వల్ల రాయదుర్గం అనే ప్రాంతం లో భూములను వేలం వేస్తే ఎకరం ధర 117 కోట్ల పలికింది.. కోకాపేట ప్రాంతంలో ఆ స్థాయిలో ధర పలకకపోయినప్పటికీ ప్రధాన ఐటీ హబ్ ను దాటి విస్తరించడం వల్ల కోకాపేట ప్రాంతంలో భూములకు విపరీతమైన ధర ఉంది.భవిష్యత్ కాలంలో మౌలిక సదుపాయాలు, ప్రణాళిక బద్ధమైన టెక్ జోన్లు, ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు కారణంగా పెట్టుబడిదారులు కోకాపేట వైపు దృష్టి సారిస్తున్నారు. హైదరాబాద్ నగరం విస్తరిస్తున్నా కొద్దీ కోకాపేట పరిసర ప్రాంతాలు ప్రీమియం పెట్టుబడి హాట్ స్పాట్ లుగా మారతాయని రియల్ ఎస్టేట్ రంగ నిపుణులు పేర్కొంటున్నారు.. "భవిష్యత్తు కాలం మొత్తం ఈ ప్రాంతం కేంద్రంగా కార్యకలాపాలు సాగుతాయి.. పెట్టుబడి వ్యూహాలు కూడా ఈ ప్రాంతం ఆధారంగానే సాగుతాయి.

# రైతు సంక్షేమం ఈ ప్రభుత్వంలోనే సాధ్యం

**హైదరాబాద్ పెన్ పవర్:** కొత్తపల్లి మండలం, కొక్కరంచ గ్రామంలో రైతు "వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల" ఆధ్వర్యంలో నిర్వహించిన "రైతన్నా – మీకోసం" కార్యక్రమంలోఈ రోజు కొక్కెరంచ గ్రామంలో, నందికొట్కూరు %మీూా% గిత్త జయ సూర్య ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా రైతన్న మీకోసం కరపత్రాలు రైతులకి అందచేసి, కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాల గురించి తెలియజేసి రైతుల ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు.పంచ సూత్రాలతో రైతుకి వ్యవసాయం గిట్టుబాటుగా ఉంటుంది అని తెలియచేసారు.వివిధ పంటల దిగుబడి, ధరలు అడిగి తెలుసుకున్నారు.

భూమి ఆరోగ్యంగా, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు ముందు అడుగు వేయాలని తెలియజేశారు.రైతుల సంక్షము ఈ ప్రభుత్వంతోనే సాధ్యం అని అయనఅన్నారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి %ణ%. నాగ జ్యోతి,మండల తహసీల్దార్ ఉమా రాణి,మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం,మండలం పరిషత్ అభివృద్ధి అధికారి మేరీ , సెరికల్చర్ అధికారి మూర్తి, %ఱూ% మండల బూత్ ఇంచార్జి నారపురెడ్డి, మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, %ూూజూ% చైర్మన్ నాగేశ్వరావు,రైతు సేవ సిబ్బంది రవీంద్ర నాయక్,ప్రజా ప్రతినిధులు

లక్ష్మణ్ గౌడ్, %ూవీజ% ఛైర్మెన్ చిన్నస్వాములు, యూనిట్ ఇన్చార్జ్, వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, షరీఫ్ భాష, నాగ శేషన్న, నరసింహుడు, జయసింహ, ఆంజనేయులు, నాగేశ్వరరావు, మద్దిలేటి, బుచ్చిరెడ్డి, %ఓ% వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, జిఎండి రఫీ,మన్సూర్ నాగేశ్వర యాదవ్, నడిపెన్న, అమర్నాథ్, పోతు నారాయణ, శివారెడ్డి, సహదేవుడు, జానకి రాముడు, రమణారెడ్డి, నాయకులు కార్యకర్తలు అగ్రికల్చర్ మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగింది.

## శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప సాములు

**హైదరాబాద్ పెన్ పవర్:** కలసపాడు మండలం పరిధిలోని తెల్లపాడు గ్రామానికి చెందిన సుమారు 40 మంది అయ్యప్ప స్వాములు గురువారం శబరిమల యాత్రకు బయలు దేరారు. శబరిమల కొండ కోనల్లో పంబా నది తీరాన కొలువుదీరిన అయ్యప్ప స్వామి దర్శనానికి స్వాములు బయలుదేరగా గ్రామ ప్రజలు అయ్యప్ప స్వామి పాటలు భజనలు సంకీర్తనలతో పూలవర్షం కురిపిస్తూ దైవదర్శనానికి వెళుతున్న అయ్యప్ప స్వాములకు శు భాకాంక్షలు తెలియజేశారు. అయ్యప్ప మాల ధరించి 41 రోజులు భక్తిశ్రద్ధలతో కఠిన నియమ నిష్ఠలతో ఆధ్యాత్మిక ధ్యానంతో మణికంఠుని అనునిత్యం మనసున తలుచుకుంటూ పూజిస్తూ ఆరాధిస్తూ నిత్యం దైవారాధనతో గడిపిన అయ్యప్ప స్వాములు ఆ మణికంఠుని స్వయంగా సందర్శించి వీక్షించి మనసారా పూజించి తరించాలన్న గొప్ప సంకల్పంతో శబరిమల యాత్రకు బయలుదేరారు. గురుస్వాములు చెప్పిన విధంగా నియమాలను పాటిస్తూ పూజలు చేస్తూ చన్నీటి స్నానం చేసి కటిక నేలపై పరుండి ఒంటి పూట భోజనంతో నియమ నిష్ఠలు కలిగి పూజలు చేసి అయ్యప్ప స్వామి సన్నిధికి బయలుదేరి వెళు తున్నట్లు గురుస్వాములు గూడపు రెడ్డి రమణారెడ్డి, కర్నాటి మధు రెడ్డి స్వాములు తెలిపారు. శబరిమల యాత్రకు వెళుతున్న సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వైభవం పండుగ వాతావరణం నెలకొన్నది.

## శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు ప్లాట్లు కేటాయింపు, పంపిణీ పక్రియ చేపట్టాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** ట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు ప్లాట్లును కేటాయింపు, పంపిణీ ప్రక్రియ చేపట్టాలి అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరం నందు శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనుల పై ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, నగర పాలక సంస్థ మున్సిపల్ కమీషనర్ మౌర్య, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దివాకర్ రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులకు పూర్తి చేసి అర్హులైన వారికి ప్లాట్లు కేటాయించాలని తెలిపారు. లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయడానికి సంబంధిత అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. శెట్టిపల్లిలో ఆధునిక మౌలిక సదుపాయాలతో కూడిన లేఔట్ నిర్మాణం జరుగుతుందనీ, అందులో రోడ్లు, డ్రైనేజ్, త్రాగు నీటి పైపులు, విద్యుత్ మరియు పార్కులు వంటి సదుపాయాలు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లే అవుట్ డెవలప్మెంట్ పనులను సంబందిత అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని త్వరితగతిన పూర్తి చేస్తూ జంగిల్ క్లియరెన్స్ పనులను కూడా వేగవంతం చేయాలన్నారు.ఈ సమావేశంలో తిరుపతి ఆర్ డి ఓ రాంమోహన్, తుడా చీఫ్ ప్లానింగ్ అధికారి దేవి కుమారి, తుడా భూ సేకరణ అధికారి సుజన, తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు,అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి వాణిశ్రీ,, సూర్యనారాయణమ్మ,తుడా ఈ ఈ రవీంద్రనాథ్, ఎస్.ఈ కృష్ణా రెడ్డి, తిరుపతి అర్బన్ తహసీల్దార్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలన ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు...

**హైదరాబాద్ పెన్ పవర్:** పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడంలో ప్రభుత్వానికి ఆర్థికంగా ఉన్నతంగా ఉన్నవారు సహకరించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పి4ను అమలు చేస్తున్నదని ఆయన చెప్పారు. కచ్చపి ఆడిటోరియంలో గురువారం స్వర్ణ ఆంధ్ర 2047 నియోజకవర్గ స్థాయి యాక్షన్ ప్లాన్ యూనిట్ సమావేశం నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధ్యక్షతన జరిగింది. ఇరవై శాతంగా ఉన్న పేదలను పది శాతం సంపన్నులు ఆదుకోవాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకులు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి లోకేష్ లు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తిరుపతి నియోజకవర్గంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పటి వరకు అనేక మంది మార్గదర్శులు బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందని తెలిపారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ తిరుపతిలో 7,455 మంది బంగారు కుటుంబాలు ఉంటే ఇప్పటి వరకు 6,411 మందిని మార్గదర్శకులుతో అధికారులు మ్యాపింగ్ చేశారని తెలిపారు. ఇందులో మెడికల్ ట్రీట్మెంట్ కోరుకున్న వారే ఎక్కువగా ఉన్నారని, వారిని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారు దత్తత తీసుకోవడం జరిగిందని తెలిపారు. మిగిలిన 1044 మందిని త్వరలోనే మ్యాపింగ్ చేయించి ఆదుకుంటామని తెలిపారు. కొంతమంది మార్గదర్శులు వార్డులను కూడా దత్తత తీసుకోవడానికి ముందుకు వస్తున్నారని వారిని ఆహ్వానిస్తున్నామని తెలిపారు. సమావేశం అనంతరం కమిషనర్ దత్తత తీసుకున్న ఐదు కుటుంబాల్లో ఒకరికి తోపుడు బండిని అందజేసి ఆదుకున్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నారాయణ, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారమ్మ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డి.ఈ.రాజు, మార్గదర్శులు, బంగారు కుటుంబాల సభ్యులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## భవాని దీక్షల విరమణ సందర్భంగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల టెంపుల్ పరిసర ప్రాంతాలను ఇతర శాఖల అధికారులతో కలిసి పరిశీలించిన నగర పోలీస్ కమీషనర్ , జిల్లా కలెక్టర్

**హైదరాబాద్ పెన్ పవర్:** ది.11.12.2025 నుండి ప్రారంభమయ్యే భవాని దీక్షల విరమణ కార్యక్రమం ది.15.12.2025న జరిగే మహా పూర్ణాహుతి కార్యక్రమంతో ముగుస్తుంది. రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు అమ్మవారి మాలాధారణ చేసి దీక్షా విరమణ కోసం విజయవాడకు వస్తారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మి శా , మున్సిపల్ కమిషనర్, డి.సి.పి.లు, దేవస్థాన అధికారులు మరియు ఇతర శాఖల అధికారులతో కలిసి హెూమగుండాలు మరియు విరుముడుల స్టాండ్ల ఏర్పాటు ప్రదేశాలను పరిశీలించారు. అలాగే భక్తుల ప్రవేశం-నిష్క్రమణ మార్గాలు, ప్రసాదం కౌంటర్లు మరియు గిరిప్రదక్షిణ ప్రదేశాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.గిరిప్రదక్షణ సందర్భంగా రోడ్లపై ఉన్న ఆక్రమణలను తొలగించేలా సూచనలు చేయడంతో పాటు, దర్శన సమయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. క్యూలైన్లను, దర్శనం అనంతరం భక్తులు వెళ్లే మార్గాలను కూడా పరిశీలించి భద్రత, సౌకర్యాల పరంగా పూర్తి ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ%ౖ% ఈ సారి భవాని దీక్షా విరమణను, దసరా మహెూత్సవాల్లానే అత్యుత్తమంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అన్నీ రకాల వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది, ఈ సారి హెూల్డింగ్ ఏరియాల డిజైన్ కూడా కొంత మార్పు చేసి ఎటునుంచి వచ్చిన భక్తులైనా ఒకే సమయానికి అమ్మవారి ధర్శనం చేసుకునేలాగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, రెండు షిఫ్టుల్లో సుమారు 3000 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. భవాని భక్తుల కోసం ప్రత్యేక యాప్ రూపొందించబడిందని, దర్శనానికి వచ్చే భక్తులు ఈ యాప్ ద్వారా సమాచారం పొందాలని, అదేవిధంగా లడ్డూలను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునే అవకాశమున్నట్టు తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ%ౖ% భవాని దీక్షా విరమణ-2025 విజయవంతం కావడానికి అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు జల్లు కేంద్రాలు, సానిటేషన్, త్రాగునీరు మరియు అన్ని వసతులను మరింత విస్తరించి ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ జిల్లా కలెక్టర్ , డి.సి.పి.లు, మున్సిపల్ కమిషనర్, టెంపుల్ ఈ.ఓ., ఎ.డి.సి.పి., ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు, దేవస్థాన అధికారులు మరియు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ముంబైలో పాతళలోకం. ట్రాఫిక్ కష్టాలు ఇంతింతకాదయా...

**ముంబై, నవంబర్ 27, పెన్ పవర్:**
ముంబై ట్రాఫిక్ కష్టాలు తీర్చే ప్రణాళికలను మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ వెల్లడించారు. ముంబైలో భూగర్భంలో సొరంగ మార్గాల నెట్‌వర్క్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ టన్నెల్స్ నిర్మాణాన్ని పాతాళ లోకంగా సీఎం ఫడ్నవీస్ అభివర్ణించారు. భూమిపై ఉన్న రోడ్లకు సమాంతరంగా ఈ టన్నెల్స్ ఉంటాయని తెలిపారు. అటల్ సేతు నుంచి బాంద్రా–వర్లీ సీ లింక్ వరకు.. బాంద్రా నుంచి బీకేసీ వరకు కొత్త మార్గాలు రానున్నాయిదేశ ఆర్థిక రాజధాని ముంబైలో ట్రాఫిక్ సమస్య గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే.. ముంబై ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు తాము రచిస్తున్న భారీ ప్రణాళికను వివరిస్తూ మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ముంబై అడుగున తాము ఒక పాతాళ లోకాన్ని సృష్టిస్తున్నామని పేర్కొన్నారు. ప్రముఖ వెబ్ సిరీస్ పేరును ఉపయోగించి దేవేంద్ర ఫడ్నవీస్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మహారాష్ట్ర రాజకీయ వర్గాల్లో, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముంబైలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి భూమి పైన ఉన్న రోడ్లకు సమాంతరంగా.. భూమి లోపల భారీ సొరంగ మార్గాలను నిర్మించి.. నెట్‌వర్క్‌విస్తరించనున్నట్లు తెలిపారు. ముంబై అంతటా సొరంగాల విస్తృతమైన నెట్‌వర్క్‌ను సృష్టిస్తున్నామని.. ఇది ఒక రకంగా పాతాళ లోకం లాంటిదని పేర్కొన్నారు. ఇలా చేయడం వల్ల ముంబైలో ట్రాఫిక్ రద్దీని పూర్తిగా తగ్గుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ టన్నెల్ నెట్‌వర్క్‌కు మెట్రో కారిడార్లు అనుబంధంగా పనిచేస్తాయని పేర్కొన్నారు.ఐంబైలో కీలక ప్రాజెక్టులు

బోరివలి – గోరేగావ్: ప్రస్తుతం ఉన్న రోడ్లకు సమాంతరంగా బోరివలి – గోరేగావ్ మార్గంలో కొత్త రహదారి.

వర్లీ – శివడి కనెక్టర్: వచ్చే ఏడాది అందుబాటులోకి రానున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా అటల్ సేతు నుంచి బాంద్రా–వర్లీ సీ లింక్ వరకు నాన్‌స్టాప్ ప్రయాణం.బాంద్రా – బీకేసీ టన్నెల్: బాంద్రా నుంచి బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బీకేసీ) వరకు ప్రతిపాదించిన సొరంగం ద్వారా ఎయిర్‌పోర్ట్ ప్రయాణం సులభం కానుంది.త్వరలో జరగనున్న బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్(బీఎంసీ) ఎన్నికల నేపథ్యంలో దేవేంద్ర ఫడ్నవీస్ రాజకీయ వ్యూహాలపైనా స్పందించారు. ప్రజాస్వామ్యాన్ని నడపడానికి రెండు మార్గాలు ఉన్నాయని.. అందులో ఒకటి సిద్ధాంతమని.. రెండోది సంఖ్యాబలం అని పేర్కొన్నారు. సంఖ్యాబలం లేకుండా సిద్ధాంతాన్ని ప్రచారం చేయలేమమని.. రాజకీయాల్లో ప్రాక్టికల్‌గా ఉండాలని హితవు పలికారు. ఈ క్రమంలోనే ఇటీవల జరిగిన ఎన్నికల్లో రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్‌స్థాపించిన జన్ సురాజ్ పార్టీ ఘోర వైఫల్యాన్ని ఉదాహరణగా పేర్కొన్నారు. ప్రశాంత్ కిషోర్ సిద్ధాంతం గురించి మాట్లాడారని.. కానీ ఆయనకు సీట్లు రాలేదని దేవేంద్ర ఫడ్నవీస్ గుర్తు చేశారు.రాజకీయ వ్యవస్థ మొత్తంఅవినీతిమయం అయిందని ముద్ర వేయడాన్ని తాను అంగీకరించనని సీఎం ఫడ్నవీస్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వంపై ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేదని.. కానీ రాష్ట్ర స్థాయిల్లో కొన్ని సంఘటనలుజరుగుతున్నాయని అంగీకరించారు. అంత మాత్రాన వ్యవస్థ మొత్తం చెడ్డది అని కాదని పేర్కొన్నారు. వేర్వేరు సిద్ధాంతాలు ఉన్నప్పటికీ, ఉమ్మడి ప్రణాళిక ద్వారా ప్రభుత్వాన్ని నడపవచ్చని తెలిపారు

# ఈ కారు నెంబరే కోటి 17 లక్షలు

**ఛండీఘడ్, నవంబర్ 27, పెన్ పవర్:** మన దగ్గర చాలా మందికి కార్లు, బైకులు అంటే ఇష్టం. కానీ కొందరికి మాత్రం ఫ్యాన్సీ నంబర్ల పిచ్చి ఉంటుంది. దీని కోసం లక్షలు, కోట్లు ఖర్చు చేస్తారు. తాజాగా హర్యానాలో %ఎ=88దీ%8888 అనే నంబర్ రూ. 1.17 కోట్లకు అమ్ముడై.. దేశంలోనే అత్యంత ఖరీదైన ఫ్యాన్సీ వాహన నంబర్‌గా నిలిచింది. విశేషం ఏంటంటే.. ఈ నంబర్‌ను దక్కించుకున్న వ్యక్తి ఇంకా కారు కొనలేదంట. ఈ వార్త తెలిసిన ప్రతి ఒక్కరు ఆశ్చర్యపోతున్నారు. ఆ వివరాలు..మనిషికో రకం అభిరుచి ఉంటుంది. కొందరికి హైఎండ్ కార్లు, బైకులు, గాడ్జెట్స్ అంటే ఇష్టం ఉంటుంది. కొందరికి పాత కాలం నాటి వాహనాలు, వస్తువులు అంటే మక్కువ. అలానే కొందరికి ఫ్యాన్సీ నంబర్ల పిచ్చి ఉంటుంది. ఎంతలా అంటే.. వాహనం కన్నా ఎక్కువ ధరను దాని నంబర్‌కే పెడతారు. లక్షల రూపాయలు చెల్లించి మరి ఫ్యాన్సీ నంబర్లను సొంతం చేసుకుంటారు. అయితే ఇప్పటి వరకు ఇలా ఫ్యాన్సీ నంబర్ల కోసం.. వాహనం కన్నా ఎక్కువ ఖరీదు, లక్షలు ఖర్చు చేసిన వారి గురించి విన్నాం. ఇప్పుడు అంతకు మించి అనే వార్త వెలుగులోకి వచ్చింది. దేశంలోనే అత్యంత ఖరీదైన ఫ్యాన్సీ నంబర్‌గా నిలిచింది %ఎ=88దీ%8888. దీని కోసం కోటి రూపాయలకు పైగా ఖర్చు చేశాడో వ్యాపారవేత్త. ఆ వివరాలు..దేశంలోనే అత్యంత ఖరీదైన ఫ్యాన్సీ నంబర్ రికార్డు హర్యానాలో నమోదైంది. రాష్ట్రంలో తాజాగా నిర్వహించిన వీఐపీ నంబర్ ప్లేట్‌ల ఆన్‌లైన్ వేలంలో '%ఎ=88దీ%8888' అనే ఫ్యాన్సీ నంబర్ రూ. 1.17 కోట్ల భారీ మొత్తానికి అమ్ముడుబోయింది. బుధవారం నాడు ఈ వేలం పాట నిర్వహించగా.. 45 మంది బిడ్డర్లు పోటీలో పాల్గొన్నారు. రూ. 50,000 బేస్ ప్రైస్‌తో ప్రారంభమైన వేలం.. సాయంత్రానికి రూ. 1.17 కోట్ల వద్ద వేలం ముగిసింది.భివానీ జిల్లాలోని ఓ గ్రామానికి చెందిన వ్యాపారవేత్త ఇంత ఖర్చు చేసి మరీ ఈ ఫ్యాన్సీ నంబర్‌ను దక్కించుకున్నాడని తెలుస్తోంది. అతడికి ట్రాన్స్‌పోర్ట్ బిజినెస్‌తో పాటు సాఫ్ట్‌వేర్ కంపెనీ కూడా ఉందని సమాచారం. అయితే ఇక్కడ




అత్యంత ఆశ్చర్యకరమైన అంశం ఏంటంటే.. సదరు వ్యాపారవేత్త ఇంకా కారు కొనలేదంట. కానీ దాని కోసం కోట్లు ఖర్చు చేసి మరీ నంబర్ ప్లేట్ కొనడం విశేషం.హర్యానా ప్రభుత్వం ప్రతి వారం వీఐపీ, ఫ్యాన్సీ నంబర్లకు ఆన్‌లైన్ వేలం నిర్వహిస్తుంది. ప్రతి వారంలో.. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు నమోదు ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఇది సోమవారం ఉదయం 9 గంటల వరకు కొనసాగుతుంది. ఆ తర్వాత బుధవారం 5 గంటలకు వేలం ఫలితాలు వెల్లడిస్తారు. ఇక గత వారం HR22W%2222µ నంబర్‌ను రూ37. 91 లక్షలకు కొనుగోలు చేశారు. ఇక ఇప్పుడు 'HR88B%8888' నంబర్‌ను ఏకంగా కోటి రూపాయలకు పైగా ఖర్చు చేసి దక్కించుకున్నారు.అయితే ఈ నంబర్ ప్రత్యేకత ఏమిటంటే.. పెద్ద అక్షరం '%దీ%' కూడా '8'ను పోలి ఉంటుంది. అలాగే నంబర్‌లో వరుసగా ఉన్న ఎనిమిదులు రావడం శుభప్రదం మాత్రమే కాక ప్రీమియం లుక్‌ను కూడా అందించాయి. ఏది ఏమైనా.. HR88B8888' నంబర్ ప్లేట్ రూ. 1.17 కోట్ల ధరకు అమ్ముడవడం చూస్తే.. దేశంలో ఫ్యాన్సీ నంబర్లు, విఐపి నంబర్లకు పెరుగుతున్న క్రేజ్‌కు నిదర్శనంగా నిలుస్తోంది అంటున్నారు.

# ఢిల్లీ పోలీసుల ఆపరేషన్...

**న్యూఢిల్లీ, నవంబర్ 27, పెన్ పవర్:**
భారత్‌లో అల్లర్లు, దాడులు చేసేందుకు పాకిస్తాన్ సకల ప్రయత్నాలు చేస్తోంది. మన నిఘా వర్గాలు, పోలీసులు, సైన్యం ఈ కుట్రలను 99 శాతం పసిగడుతున్నాయి. ఒకటి రెండు మాత్రం మిస్ అవుతున్నాయి. అలాంటిసమయంలో పహల్గాం దాడి, తాజాగా ఢిల్లీ పేలుడు ఘటన జరిగాయి. ఢిల్లీ ఘటన తర్వాత పోలీసులు తాజాగా సోదాలు విస్తృతం చేశారు. ఈ తనిఖీల్లో అంతర్జాతీయ ఆయుధ సరఫరా ముఠాను పట్టుకున్నారు.ఢిల్లీపోలీసులు పాకిస్తాన్ ఐఎస్ఐకి సంబంధిన ఆయుధాలను డ్రోన్ల ద్వారా భారత్‌లోకి సరఫరా చేస్తున్న ముఠాను అరెస్టు చేశారు. ఈ ముఠా అధునాతన టర్కీ తయారీ %జూఇ-%5.7, చైనా తయారీ px-3 పిస్టళ్లు, 92రౌండ్లను స్వాధీనం చేసుకున్నారు. విభాగం పరిశోధనల ప్రకారం, ఈ ముఠా డ్రోన్లను అతి తక్కువ ఎత్తులో ఎగిరిస్తూ పంజాబ్ సరిహద్దు ప్రాంతాల్లో జీపీఎస్ సూచించిన ప్రదేశాల వద్ద ఆయుధాలను డ్రాప్ చేస్తూ, స్థానికముఠాలకు అందేలా చేస్తోంది. ఆయుధాలు దొరికిన తరువాత, వీటిని క్రిమినల్లు, హత్యల, దోపిడీల కోసం ఉపయోగిస్తున్నట్లు వెల్లడైంది.ఈ ఆయుధ ముఠాను ఢిల్లీ పోలీసులు పట్టుకున్నారు. మణిదీప్ సింగ్, దల్వీందర్,రోహన్ తోమర్, అజయ్ అలియాస్ మోను ను అరెస్టు చేశారు. వీరు పంజాబ్, ఉత్తరప్రదేశ్ వాసులుగా, పంజాబ్%-%యూఎస్ క్రిమినల్ గ్యాంగ్స్‌కు సంబంధం ఉన్నవారు. గ్యాంగ్ నేత సోను ఖత్రి (రాజేశ్ కుమార్) ప్రస్తుతం

యూఎస్‌లో ఉన్న శ్రీమంత ఆయుధ వ్యాపార చరిత్ర కలిగిన వ్యక్తి. సోను ఖత్రి ఐఎస్ఐ సహకారంతో విక్రయానికి ఆయుధాలు సరఫరా చేస్తోంది. డ్రోన్ల వినియోగం ద్వారా రాడార్ గుర్తింపు తప్పించుకుని దేశంలోకిఆయుధాలు పంపుతున్నారు. తాజా ఘటనతో ప్రస్తుతం పోలీసులు మరింత గట్టి చర్యలతో మిగతా కుట్రకారులను గుర్తించారు.నవంబర్ 19న పోలీసులకు సమాచారం అందింది. రోహిణిపట్‌లోని ఖాతూశ్యాం ఆలయంవద్ద గ్యాంగ్‌ను పట్టుకున్నారు. పిస్టళ్లు, బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఫిలాపూర్‌కు చెందిన మణిదీప్, లూధియానాకు చెందిన దల్వీందర్ చిన్ననాటి మిత్రులు, గ్యాంగ్‌స్టర్ జస్‌ప్రీత్‌తో వీరికి సంబంధాలు ఉన్నాయి.జస్‌ప్రీత్ పాక్‌లోని ఐఎస్ఐ నుంచి ఆయుధాలు భారత్‌లోకి తెప్పిస్తున్నట్లు గుర్తించారు. ఢిల్లీతోపాటు దేశంలోని పలు గ్యాంకులకు ఆయుధాలు అందించారు. ఈ గ్యాంగులు ఆయుధాలు ఉపయోగించి హత్యలు, దోపిడీలకు పాల్పడుతున్నాయి.

# పవన్ ఎందుకీ మౌనం



**కడప, నవంబర్ 27, పెన్ పవర్:**
జనసేన అధినేత పవన్ కల్యాణ్ గత ఎన్నికలకు ముందు అధికారంలో లేరు. అప్పుడు వైసీపీ అధికారంలో ఉంది. అందుకే ఏ రకమైన విమర్శలు చేయడానికైనా ఎన్నికల సమయంలో వీలవుతుంది. కానీ వచ్చే ఎన్నికల నాటికి పవన్ చేతిలో ఉన్న పవర్ అస్త్ర మాత్రం పవర్ అయిపోయిందనే చెప్పాలి. ఇప్పుడు జగన్ ను విమర్శిస్తే కుదరదు. కేవలం కూటమి ప్రభుత్వంలో తాము చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించే చెప్పుకుని ప్రజల ముందుకు వెళ్లాలి. అతి అంత సులువు కాదు. ఎప్పుడైనా నెగిటివ్ వ్యాఖ్యలకు ఉన్న పాజిటివిటీ ప్రజల్లో పాజిటివ్ కామెంట్స్ కు ఉండదు. ఇది గత కొన్ని దశాబ్దాలుగా రాజకీయాలను చూస్తున్న వారికి ఎవరికైనా ఇలాగే అర్థమవుతుందిఅందుకే పవన్ కొత్త అస్త్రాన్ని అందుకోవాల్సి ఉంటుంది. ఒకవైపు జనసేన క్యాడర్ తో పాటు కాపు సామాజికవర్గం కూడా పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారు. ఆ విషయంలో మాత్రం పవన్ కల్యాణ్ స్పష్టత ఇవ్వలేని పరిస్థితి ఉంది. ఎందుకంటే ఇప్పటికే పలు మార్లు పవన్ కల్యాణ్ పదిహేనేళ్లు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటారని ప్రకటించారు. దీంతో ఆ అస్త్రం కూడా పవన్ చేతులో లేదు. ఇక కూటమి ప్రభుత్వం రెండోసారి ఎన్నికైతే అభివృద్ధి కొనసాగుతుందని చెప్పి ముందుకు వెళ్లాల్సి ఉంటుంది. అది చప్పగా ఉంటుంది. తప్పించి ప్రజలకు రుచించదు. జగన్ ను విమర్శించినా, వైసీపీ పాలనలో లోపాలను ఎత్తి చూపినా అవుట్ డేటెడ్ అవుతాయి. అందులోనూ విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలోనూ, రైతులు ఎదుర్కొంటున్న సమస్యల విషయంలోనూ చివరకు రాజధాని అమరావతి రైతుల అవస్థల విషయంలోనూ పవన్ కల్యాణ్ మౌనంగా ఉండటం కొంత ఇబ్బందికరంగా మారనుంది. ఇక ఆయన నిజాయితీపరుడైనా సొంత పార్టీ ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడటంతో పాటు టీడీపీ అనుకూల మీడియాలోనూ వ్యతిరేక వార్తలు వస్తుండటంతో ఇప్పుడు పవన్ కల్యాణ్ జనం వద్దకు వెళ్లాలంటే ఏం చేయాలన్న దానిపై కొంత తర్జనభర్జన పడుతున్నారు. అయితే ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉండటంతో అనేక విషయాలు కలసి వస్తాయని నమ్ముతున్నారు. అన్నీ కలసి వచ్చి తమను రెండోసారి అధికారంలోకి తెస్తాయని భావిస్తున్నారు. మరి జరుగుతుందన్నది చూడాలి.

**రైతుల కోసం వ్యూహం**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బాధ్యతగా వ్యవహరిస్తారు. మాట్లాడేటప్పుడు కూడా జాగ్రత్తగా ఉంటారు. తాను కూటమిలో కీలక భాగస్వామి అని.. తన మాటే చెల్లుబాటు అవుతుందని ఎన్నడూ చెప్పరు. అయితే ఈ విషయంలో జనసైనికులు భిన్నంగా ఉంటారు. తమ నేత వల్లే కూటమి అధికారంలోకి వచ్చిందని మాట్లాడుతుంటారు. అయితే ఆ మాటలు కూటమికి ఇబ్బందికరం అని పవన్ కళ్యాణ్ కు తెలుసు. అందుకే అటువంటి వ్యాఖ్యలకు దూరంగా ఉంటారు పవన్ కళ్యాణ్. తాజాగా కోనసీమలో కొబ్బరి రైతుల సమస్యలను స్వయంగా పరిశీలించారు పవన్ కళ్యాణ్. అక్కడ ఉప్పు నీటితో కొబ్బరి పంటకు నష్టం జరుగుతుందని తెలిసి పరామర్శకు వెళ్లారు. ఇలా వెళ్లే క్రమంలో చాలా బాధ్యతగా మాట్లాడారు. తాను ఇప్పటికిప్పుడు సమస్యను పరిష్కరించే ముఖ్యమంత్రి హోదాలో లేనన్న విషయాన్ని గుర్తు చేసి.. సీఎం చంద్రబాబుతో చర్చించి మంచి నిర్ణయం తీసుకుంటానని రైతులకు హామీ ఇచ్చారు.వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు వ్యవస్థలను వెంటాడుతున్నాయని పవన్ కళ్యాణ్ ఆవేదనతో ఉన్నారు. సంక్షేమ పథకాలతో ప్రజలకు డబ్బులు ఇస్తే చాలదని.. వారు పడుతున్న సమస్యలకు పరిష్కార మార్గం చూపించాల్సిన అవసరం ప్రభుత్వం పై ఉందని అభిప్రాయపడ్డారు. తద్వారా గత ప్రభుత్వం కేవలం సంక్షేమ పథకాలను అమలు చేసి పాలనను గాలికి వదిలేసిందని విమర్శించారు. అయితే కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి చేసిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. తద్వారా గత ప్రభుత్వ తప్పిదాలను ఎత్తిచూపే ప్రయత్నం చేశారు పవన్ కళ్యాణ్. ఈ క్రమంలో వెంటనే తాను పరిష్కార మార్గం చూపించే ప్రయత్నం చేస్తానని అతిగా హామీ కూడా ఇవ్వలేదు.అయితే తాను సీఎం హోదాలో లేనని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించిన క్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రంగంలోకి దిగింది. పవన్ కళ్యాణ్ సీఎం పదవి ఆశిస్తున్నారని ప్రచారం చేస్తోంది. వాస్తవానికి గత ప్రభుత్వం కోనసీమ కొబ్బరి రైతుల సమస్యలను పట్టించుకోలేదన్నది పవన్ ఆవేదన. సీఎం చంద్రబాబుతో చర్చించి ఆ సమస్యకు పరిష్కారం మార్గం చూపుతానని చెప్పే క్రమంలో బాధ్యతగా మాట్లాడారు పవన్ కళ్యాణ్. అయితే పవన్ కళ్యాణ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై చేసిన విమర్శలు మరిచి.. ఎంత మాత్రం తాను సీఎం పదవిలో లేనని చెప్పిన మాటను హైలెట్ చేస్తోంది. అయితే కూటమి మరో 15 సంవత్సరాల పాటు కొనసాగుతుందని పవన్ చెప్పిన మాటను ఆయన అక్షరాల పాటిస్తున్నారు. మొన్న ఆ మధ్యన ఉమ్మడి చిత్తూరు జిల్లాకు వెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అక్రమాలకు సంబంధించిన ఫోటోలు కూడా తీశారు. ఇప్పుడు గత ప్రభుత్వ వైఫల్యాలను అధిగమించే క్రమంలో.. సీఎం చంద్రబాబుతో చర్చించి పరిష్కార మార్గం చూపుతామని చెప్పారు. మొత్తానికైతే పవన్ కళ్యాణ్ చాలా బాధ్యతతో మెలుగుతున్నారు.

# బీసీల ద్రోహి కాంగ్రెస్ పార్టీ



**జగిత్యాల పెన్ పవర్:** స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అని మాయమాటలు చెప్పి.. 17% తో సరిపెట్టి బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని,బీసీలను నమ్మించి నట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీని స్థానిక సంస్థల ఎన్నికల్లో తరిమికొడదాం.. బీసీల సత్తా చాటుదాం అని మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావా వసంత -సురేష్ అన్నారు.గురువారం జిల్లాలోని సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలో జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత -సురేష్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశంలో నిర్వహించి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ
కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో బీసీలను మోసం చేసింది, బీసీల ద్రోహి కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.

2023 ఎన్నికలకు ముందు, కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చింది.కానీ రెండేళ్లు అధికారంలో ఉన్న తర్వాత, వారు ఆ హామీని మోసం చేసి రిజర్వేషన్లను కేవలం 17%కి తగ్గించి బీసీల గొంతు కోసిందని ఈ కాంగ్రెస్ పార్టీ అని ఆరోపించారు.కులగణన సర్వే ఒక తప్పుల తడక బీసీల సంఖ్య తక్కువ చూపించి బీసీలను అవహేళన చేశారు. ఏ గ్రామంలో ఎంత కులం సంఖ్య ఉందో కూడా ఇప్పటి వరకు చెప్పలేదు.దానికోసం 200 కోట్లు ఖర్చు వృధా, కెసిఆర్ ఇచ్చిన రిజర్వేషన్లు కూడా ఇవ్వక 17% కి సరిపెట్టుకున్నారని,
బీసీలను మోసం చేసినట్టు కాంగ్రెస్ పార్టీ చరిత్రలో నిలిచిపోతుందని కేవలం ఎలక్షన్లో కోసమే బిసి రిజర్వేషన్లని నమ్మ ప్రజల్ని నమ్మించారని అన్నారు.
స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని ప్రజలకు సూచించారు.
కెసిఆర్ చేసిన సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తేలు రాజు, మాజీ పాక్స్ చైర్మన్ సాగి సత్యం రావు, ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి,ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మాజీ మెంబర్ ఎండబెట్ల ప్రసాద్ మాజీ ప్రజా ప్రతినిధులు మల్లేష్, జగన్, వెంకటేష్, అరుణ్ ,కొండా ప్రభాకర్, సంతోష్, అరవింద్ గౌడ్, నాయకులు నరేష్ ,రామానుజన్, భాస్కర్ ,నాయక్, జలంధర్, శ్రీను నాయక్ మధు నాయక్ మదన్ మహేష్, సుమన్, రాజా, నర్సయ్య, లక్ష్మీ, శ్రీనివాస్ గౌడ్,రాజమల్లు మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు

- ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు చేయాలి
- నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**హైదరాబాద్ పెన్ పవర్:** :జిల్లాలో తొలివిడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన నేపథ్యంలో మేడిపల్లి మండల కేంద్రం, కొండాపూర్, కల్వకోట, కట్లకుంట గ్రామాలు తోపాటు కోరుట్ల మండలంలోని మోహన్‌రావుపేట గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం రిజర్వేషన్ల వివరాలు నోటీస్ బోర్డుపై సక్రమంగా ప్రదర్శించబడ్డాయా అనే విషయాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం వరకు ఎన్ని నామినేషన్లు స్వీకరించబడ్డాయి, అలాగే నామినేషన్ల ఫార్మ్స్ ఎంతమంది అభ్యర్థులు తీసుకున్నారనే వివరాలను సంబంధిత అధికారుల నుంచి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ, రికార్డు నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, అభ్యర్థులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆయన పలు సూచనలు అందించారు. నామినేషన్ ప్రక్రియ చట్టబద్ధంగా, ఎవరికీ ఇబ్బందులు లేకుండా పూర్తయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు మరియు తదితర అంశాలను పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించా లని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు.నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు తొలి విడత ఎన్నికల ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 వరకు నామినేషన్ పత్రాలు సమర్పించవచ్చని తెలిపారు. నవంబర్ 30 రోజున వీటి పరిశీలన ఉంటుందని తెలిపారు. డిసెంబర్ 3 వరకు ఉపసంహరణ గడువు ఉంటుందని తెలిపారు. మొదటి విడతలో 7 మండలాల్లోని 122 గ్రామాలు, 1172 వార్డుల్లో డిసెంబర్ 11 న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరగనుందని అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు.ఈ పరిశీలనలో ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు,సంబం ధిత అధికారులు పాల్గొన్నారు.

# సర్పంచ్ నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

**జగిత్యాల, పెన్ పవర్:** :సర్పంచ్ ఎన్నికల మొదటి విడత నామినేషన్ ప్రక్రియ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.మొదటి విడతలో బాగంగా ఎన్నికలు నిర్వహించే గ్రామ పంచాయతీలు, వార్డులకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభ కావడం జరిగిందని, నామినేషన్ ప్రక్రియకు అనుగుణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లును చేయడం జరిగిందని అన్నారు.కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిదిలోని ఐలాపూర్, పైడిమడుగు గ్రామలో ఏర్పాటు చేసిన నామినేషన్ ప్రక్రియను డిఎస్పి తో కలిసి పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిది నిభందన ఉంటుందని, నామినేషన్ సెంటర్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు.సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నామినేషన్ల దాఖల సందర్భంలో అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) ను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందని అన్నారు.

# క్షయ వ్యాధి నివారణలో భాగస్వాములవుదాం

**హైదరాబాద్ పెన్ పవర్:** క్షయ వ్యాధి నివారణ సాధ్యమని మందులతో క్షయ వ్యాధిని నివారించవచ్చని అందరం క్షయ వ్యాధి నివారణలో బాగా స్వాములు ఆవుదామని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ పిలుపు నిచ్చారు.గురువారం జిల్లా లోని మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ చాంపియన్లకు క్షయ వ్యాధి నిర్మూలనలో తోడ్పాటు అందించడానికి స్వచ్ఛంద సంస్థ సహకారంతో శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ క్షయ మహమ్మారి వలన ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో క్షయ వ్యాధి మందులు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, సరియైన పద్ధతిలో మందులు వాడితే ప్రాణాపాయాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. గతంలో చికిత్స తీసుకొని నయమైనటు వంటి పేషెంట్లను టీబీ ఛాంపియన్స్ గా గుర్తించి వారందరిని క్షయ నిర్మూలనలో భాగస్వాములను చేయడమే ఈ ట్రైనింగ్ ముఖ్య ఉద్దేశమని ఆన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ శ్రీనివాస్, డాక్టర్ మౌనిక, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భక్త మార్కండేయ దేవాలయములో వైభవంగా శ్రీ గురు చరిత్ర దత్త పారాయణం ప్రారంభం

**జగిత్యాల: పెన్ పవర్:** శ్రీ భక్త మార్కండేయ దేవాలయములో గురువారం శ్రీ భక్త మార్కండేయ స్వామి, శ్రీ గాయత్రి అమ్మవారికి, శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించి, శ్రీ గురు దత్త జయంతి సందర్భంగా వారం రోజులపాటు జరిగే శ్రీ గురు చరిత్ర దత్త పారాయణం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ గురు దత్త జయంతి సందర్భంగా ఆలయంలో ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో శ్రీ గురు దత్తాత్రేయ స్వామి చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పలు పుష్పాలతో స్వామివారిని అలంకరించి. ప్రత్యేక పూజలను నిర్వహించి మంగళహారతులను సమర్పించారు. అనంతరం భక్తులు మహిళలు సామూహిక శ్రీ గురు దత్తాత్రేయ పారాయణాన్ని భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు బోగ గంగాధర్ మాట్లాడుతూ గురువారం నుండి వచ్చే నెల 4 తేదీ వరకు. ఈ పారాయణం దత్తాత్రేయ జయంతి వరకు జరుగున అని అదే రోజు స్వామివారికి ప్రత్యేక పూజలు పంచాముతాభిషేకాలు భక్తుల స్వహస్తాలతో నిర్వహించడం జరుగునని భక్తులు అధిక పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని అదేవిధంగా అదే రోజు అన్న ప్రసాదాన్ని ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బోగ గంగాధర్, ఆలయ అర్చకులు మేడిపల్లి శ్రీనివాస శర్మ, ప్రధాన కార్యదర్శి గాదాసు రాజేందర్ బోగ రాజు, మానపురి మహేష్, కొక్కుల ప్రభాకర్, కార్యవర్గం సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ అన్నారు.గురువారం రోజున గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో మెట్ పల్లి మండలం గొర్రెపల్లి, సాతారం,మల్లాపూర్ మండలంలో మొగిలి పేట, రాఘవపేట, కుస్తాపూర్, కొత్త దాంరాజ్ పల్లి గ్రామాలలో నామినేషన్ కేంద్రాలను లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ పరిశీలించారు. ఈ సంధర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం రిజర్వేషన్ల వివరాలు నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు. ప్రస్తుతం వరకు ఎన్ని నామినేషన్లు స్వీకరించబడ్డాయి, అలాగే నామినేషన్ల ఫార్మ్స్ ఎంతమంది అభ్యర్థులు తీసుకున్నారనే వివరాలను సంబంధిత అధికారుల నుంచి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ, రికార్డు నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, అభ్యర్థులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆయన పలు సూచనలు అందించారు. నామినేషన్ ప్రక్రియ చట్టబద్ధంగా, ఎవరికీ ఇబ్బందులు లేకుండా పూర్తయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను క్రమం తప్పకుండా పాటించాలని, అదే విధంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు.ఈ పరిశీలనలో ఎమ్మార్వోలు,ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ద

# ఎమ్మెల్యే చొరవతో చివరి దశకు బొందిమడుగుల బ్రిడ్జి పనులు

**హైదరాబాద్ పెన్ పవర్:** పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శ్యాంబాబు చొరవతో బందిమడుగుల బ్రిడ్జి పనులు చివరి దశకు చేరుకున్నాయని బందిమడుగుల సర్పంచ్ పూర్వ సలహాదారులు సలింద్ర ప్రతాప్ యాదవ్, మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు లు తెలియజేశారు. గురువారం రోజున తుగ్గలి మండల పరిధిలోని గల బొందిమడుగుల నుండి మారెళ్ళ గ్రామానికి వెళ్లవలసిన బ్రిడ్జి పనులను మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ బొందిమడుగుల నుండి మారెళ్ల మార్గమధ్యంలో అధిక వర్షాల వలన బ్రిడ్జి కూలిపోవడం జరిగిందని,గత ప్రభుత్వం ఎటువంటి బ్రిజ్ పనులు గత ప్రభుత్వం చేపట్టలేదని టిడిపి నాయకులు తెలియజేశారు.కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యామ్ కుమార్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా బ్రిడ్జి పనులు తొందరగా చేయాలని అధికారులను ఆదేశాలు జారీ చేయడంతో బ్రిడ్జి పనులు ముగింపు దశకు వచ్చాయని వారు తెలియజేశారు.పత్తికొండ వెళ్లడానికి మరియు డోన్ వెళ్లడానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా బ్రిడ్జి పనులు చేపట్టడం జరిగిందని వారు తెలియజేశారు.పత్తికొండ శాసనసభ్యులు కేఈ శామ్ బాబు హామీ ఇచ్చారంటే అది తప్పకుండా నెరవేరుస్తారని వారు తెలియజేశారు. బొందిమడుగుల బ్రిడ్జి పనులు దాదాపుగా పూర్తి అయ్యాయని త్వరలో పత్తికొండ శాసనసభ్యులు కేఈ శామ్ బాబు చేతుల మీదుగా బ్రిడ్జిను ప్రారంభిస్తామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తుగ్గలి మండల ఆర్గనైజర్ కన్వీనర్ మామల్లకుంట తిమ్మప్ప,సలింద్ర వెంకటేష్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ప్రభల తీర్థానికి గుర్తింపు

**కాకినాడ, నవంబర్ 27, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో జరిగే జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు సమ్మతి తెలిపారని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మొసలపల్లి గ్రామంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినాల్లో.. జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని నిర్వహిస్తారు. 450 ఏళ్ల చరిత్ర ఉన్న ఈ ఉత్సవానికి రాష్ట్ర పండుగగా ప్రకటిస్తే.. కోనసీమ ప్రాంత ఆధ్యాత్మిక, పర్యాటక అభివృద్ధికి దోహదపడుతుంది.ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగలలో జగ్గన్నతోట ప్రభల తీర్థానికి ప్రత్యేక స్థానం ఉంది. వందల ఏళ్లుగా తెలుగు సంస్కృతికి చిహ్నంగా ఈ పండుగ నిలుస్తోంది. అయితే జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు సీఎం చంద్రబాబు సమ్మతించారని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఈ మేరకు మలికిపురం గ్రామానికి వచ్చిన ఆయనకు స్థానికులు వినతిపత్రం అందించారు.స్థానికుల వినతిపై స్పందించిన మంత్రి దుర్గేష్.. లక్షల మంది భక్తుల కోలాహలం మధ్య ప్రతి సంవత్సరం వైభవంగా నిర్వహించే ఈ ప్రభల తీర్థానికి 450 సంవత్సరాల ఘనచరిత్ర ఉందని గుర్తుచేశారు. ఈ విషయంపై ఇప్పటికే ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌తో పాటు సృజనాత్మక, సాంస్కృతిక కమిషన్ ఛైర్‌పర్సన్ పొడపాటి తేజస్వి దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. దీనికి సీఎం చంద్రబాబు కూడా సమ్మతి తెలిపారన్నారు.డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మొసలపల్లి గ్రామంలో ఏటా సంక్రాంతి పర్వదినాల్లో.. జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని నిర్వహిస్తారు. పంట కాలువల సవ్వడి నడుమ సంక్రాంతి కనుమ రోజున ఈ ఉత్సవం జరుగుతుంది. దాదాపు 450 ఏళ్లు చరిత్ర కలిగిన ఈ ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించాలని ప్రజలు ఎప్పటినుంచో ఆకాంక్షిస్తున్నారు. దేశం మొత్తంలో.. ఏకాదశరుద్రులు ఒకేచోట కొలువుతీరేది జగ్గన్నతోట ప్రభల ఉత్సవంలోనే. రాష్ట్రంలో అత్యంత ఎత్తయిన ప్రభలు అంబాజీపేట మండలంలోనే తయారు చేస్తారు.ఈ జగ్గన్నతోట ప్రభల ఉత్సవం విశిష్టత గురించి గంగలకుర్రు అగ్రహారానికి చెందిన శివకేశవ యూత్ సభ్యులు రాసిన లేఖల ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ తెలుసుకున్నారు. అనంతరం ప్రధాని 2020లో తన సందేశాన్ని పంపించారు. 2023లో ఢిల్లీలో నిర్వహించిన గణతంత్ర వేడుకలో జగ్గన్నతోట ప్రభల తీర్థం శకటాన్ని ప్రదర్శించారు. ఈ ప్రభల గురించి ప్రధాని మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించడం విశేషం. ఈ ఏడాది పర్యాటకశాఖ ఈవెంట్స్-ఫెస్టివల్ వెబ్‌సైట్‌లో ఈ ఉత్సవం చోటు దక్కించుకోవడం గమనార్హం. అంతేకాకుండా పదోతరగతి తెలుగు పాఠ్యపుస్తకంలో.. జగ్గన్నతోట ప్రభల తీర్థం ప్రాధాన్యత, ప్రాచుర్యాన్ని వివరించారు.జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్రపండుగగా గుర్తిస్తే.. కోనసీమ ప్రాంతం ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. దేశవ్యాప్తంగా విశిష్ట గుర్తింపు దక్కుతుంది. పర్యాటకులు కూడా ఎక్కువ సంఖ్యలో రావడానికి ఆస్కారం ఏర్పడుతుంది. ఇక రాష్ట్ర పండుగగా గుర్తిస్తే.. ఈ ఉత్సవం మరింత వైభవంగా జరపడానికి.. ఉత్సవానికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తారు. అంతేకాకుండా పదకొండు గ్రామాల్లో కొలువుదీరిన ఏకాదశ రుద్రుల ఆలయాలు మరింత అభివృద్ధి చెందుతాయి. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు.. ఆలయాల వద్ద ప్రధానంగా తాగునీరు, వైద్యశిబిరాలు, పారిశుద్ధ్యం వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయొచ్చు.

# తుపాన్‌గా బలపడిన సెన్యార్ తీవ్రవాయుగుండం..

**,విశాఖపట్టణం, నవంబర్ 27, పెన్ పవర్:** నైరుతి బంగాళాఖాతం, దక్షిణ శ్రీలంక, హిందూ మహాసముద్రం మీదుగా అల్పపీడనం కొనసాగుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది.ఇది రాబోయే 12 గంటల్లో ఉత్తర- వాయువ్య దిశగా కదులుతూ తీవ్రఅల్పపీడనంగా మారే అవకాశం ఉందంది. ఆ తదుపరి 24 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వివరించింది. మలక్కా జలసంధి ప్రాంతంలో సెన్యార్ తుపాన్ గా బలపడిన తీవ్రవాయుగుండం. ఈ తుపానుకు 'సెన్యార్'గా నామకరణం చేశారు. 24 గంటల తర్వాత క్రమంగా బలహీనపడే అవకాశం ఉంది. విశాఖపట్నం, కొనసీమ, ఉత్తర తమిళనాడు ప్రాంతాల్లో 5 నుంచి 10 సెం.మీ. వర్షపాతం నమోదు కావొచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది. తమిళనాడులో పలు జిల్లాలకు అలర్ట్ ప్రకటించారు. మలక్కా జలసంధి ప్రాంతాల్లో తీవ్రవాయుగుండం కొనసాగుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతూ ఈరోజు తుపానుగా బలపడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతూ మరింత బలపడే అవకాశం ఉందని వెల్లడించింది. గురువారం నుంచి మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని హెచ్చరించింది.అల్పపీడనం, తుపాను ప్రభావంతో శనివారం నుంచి మంగళవారం వరకు (నవంబర్ 29 నుంచి డిసెంబర్ 2) కోస్తాంధ్ర, రాయలసీమలోని పలు జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా రైతులు అప్రమత్తమై వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వరి కోతలు జోరుగా సాగుతున్న క్రమంలో వెంటనే కుప్పలు వేసుకోవాలని విపత్తుల నిర్వహణ శాఖ సూచించింది. పండిన ధాన్యాన్ని తడవకుండా భద్రపరచుకోవాలని, తడిసిన గింజలు మొలకెత్తకుండా, నాణ్యత కోల్పోకుండా జాగ్రత్త పడాలి సూచించింది. రంగుమారకుండా ఉండేందుకు పూర్తిగా పట్టాలతో కప్పి ఉంచాలని అన్నదాతలకు సూచించింది.

# పార్లమెంటుకు అమరావతి బిల్లు...

**విజయవాడ, నవంబర్ 27, పెన్ పవర్:**అమ%యాచీజు%రావతి రైతుల చిరకాల వాంఛ తీరనుంది. ఏపీ ప్రజల్లో ఉన్న అయోమయం తొలగనుంది. ఏపీకి అమరావతి శాశ్వత రాజధానిగా కేంద్రం గుర్తించనుంది. ఈ మేరకు డిసెంబర్ లో పార్లమెంటులో అమరావతి రాజధానిగా చట్టం చేయనున్నారు. చట్టబద్ధత కల్పించనున్నారు. గత అనుభవాల దృష్ట్యా భవిష్యత్తులో మరోసారి అటువంటి పరిస్థితులు తలెత్తకుండా చట్టబద్ధత కల్పించాలన్నది చాలా ఏళ్లుగా వినిపిస్తూ వస్తోంది. ఇప్పుడు ఏపీలో టిడిపి కూటమి ప్రభుత్వం ఉండడం.. ఆపై కేంద్రంలో కీలక భాగస్వామి కావడంతో అమరావతికి చట్టబద్ధత అనేది సులువు అవుతోంది. దేశంలో ఏ రాష్ట్ర రాజధాని కీ లేని అరుదైన గౌరవం, ఆపై ఏకంగా చట్ట 'భద్రత' దొరకనుంది.నవ్యాంధ్రప్రదేశ్ కు టిడిపి తొలి ప్రభుత్వం పగ్గాలు చేపట్టింది. అమరావతిని రాజధానిగా ఎంపిక చేసింది. అయితే అటు తరువాత వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ కారణాలతో మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చింది. ఆ సమయంలో మంత్రి బొత్స లాంటి సీనియర్ నేత కూడా అమరావతికి కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయలేదని.. అందుకే అమరావతిని మారుస్తున్నట్లు ప్రకటన చేశారు. అప్పట్లో కేంద్ర ప్రభుత్వం సైతం ఈ విషయంలో కలుగజేసుకోలేదు. రాష్ట్రాల రాజధానుల ఏర్పాటు అనేది ఆయా రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాలపై ఆధారపడి ఉంటుందని.. అందులో కలుగజేసుకోలేమని ప్రకటించింది. టిడిపి తో బిజెపికి ఉన్న విభేదాలతోనే అలా ప్రకటన చేసిందని అంతా భావించారు. అయితే చాలా సందర్భాల్లో అమరావతిని రాజధానిగా కేంద్రం గుర్తించిందన్న ప్రకటన వచ్చేది అప్పట్లో. అంతకుమించి స్వాంతన ఉండేది కాదు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత అమరావతి రాజధాని నిర్మాణ పనులు పున ప్రారంభం అయ్యాయి. కానీ అమరావతి పై అనుమానపు ఛాయలు అలానే ఉండిపోయాయి. జగన్ లాంటి మరో నేత వచ్చి అమరావతి కాదని వేరే రాజధాని ప్రకటిస్తారన్న అనుమానాలు కూడా ఉండిపోయాయి ప్రజల్లో. అందుకే ప్రజల్లో ఉన్న అయోమయాన్ని పోగొట్టాలని సిఆర్డిఏ అధికారులు కేంద్రాన్ని ఆశ్రయించారు. అమరావతి రాజధాని కి చట్టబద్ధత కల్పిస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలని.. పార్లమెంటులో చర్చించి ఆమోదించాలని అటార్నీ జనరల్ వెంకటరమణను కోరారు. అయితే దేశంలో ఏ రాజధానికి కూడా గెజిట్ నోటిఫికేషన్ అనేది ఇవ్వలేదని.. అలా ప్రత్యేకంగా గుర్తించాల్సిన అవసరం లేదని.. అది రాష్ట్ర ప్రభుత్వ అభిమతంపై ఆధారపడి ఉంటుందని చెప్పుకొచ్చారు.ప్రస్తుతం ఎన్డీఏలో తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామి. అమరావతి విషయంలో చట్టబద్ధత కల్పించకపోతే వచ్చే ఇబ్బందులను కేంద్ర ప్రభుత్వం దృష్టికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకెళ్లింది. ప్రజల్లో ఉన్న అయోమయం తొలగించడంతో పాటు భారీగా పెట్టుబడులు వస్తున్న దృష్ట్యా ఇన్వెస్టర్స్ లో నమ్మకం కోసమైనా అమరావతికి చట్టబద్ధత కల్పించాల్సిన అవసరం ఉందని ఏపీ నుంచి ప్రతిపాదనలు వెళ్లాయి. దీనిపై అటార్నీ జనరల్ సైతం సంతృప్తి వ్యక్తం చేస్తూ ఒక నోటు తయారు చేసి.. కేంద్ర క్యాబినెట్ కు పంపించారు. అక్కడ ఆమోదముద్ర వేసి న్యాయ శాఖకు వెళ్ళింది ఆ నోటు. అక్కడ కూడా అనేక రకాల అభ్యంతరాలు అధిగమించి ప్రస్తుతం హోం శాఖ పరిధిలో ఉంది. డిసెంబర్ లో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో అమరావతి బిల్లు చర్చకు రానుంది. తప్పనిసరిగా చట్టబద్ధత కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది. నిజంగా ఇది అమరావతికి శుభపరిణామమే.

# టమోటా ధరలకు రెక్కలు

**తిరుపతి, నవంబర్ 27, పెన్ పవర్:**
టమోటా ధరలకు రెక్కలు వచ్చాయి. ఉన్న పళంగా బంగారం లాగానే ధరలు పెరుగుతున్నాయి. మదనపల్లి మార్కెట్ లో కిలో రూ. 63 టమోటా ధర తలుకుతుండగా గత పది రోజులుగా క్రమేణ పెరుగుతున్నాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లా లోని పడమటి మండలాల్లో ప్రధాన ఆదాయ పంటగా టమోటా సాగు చేస్తున్న రైతులు ధర ఉన్న దిగుబడి లేక దిగాలు చెందుతున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలోని మదనపల్లి,తంబళ్లపల్లి పుంగనూరు పలమనేరు నియోజకవర్గాల్లోనే దాదాపు 10 వేల హెక్టార్లలో టమోటా సాగు చేసిన రైతులు దిగుబడి కూడా ఆశాజనకంగానే ఉంటుందని భావించారు. సీజన్ ముగుస్తున్న సమయంలో మొంథా తుఫాను, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా దిగుబడి తగ్గింది. వర్షాల వల్ల చీడ పురుగులతో తెగుళ్ల బెడద రైతులకు ఇబ్బందిగా మారడంతో పాటు దిగుబడి కూడా తగ్గేందుకు కారణమైంది.వర్షాల కారణంగా తేమశాతం అధికం కావడం, టమోటా మచ్చలు ఏర్పడడంతో పాటు పొలాల్లోనే కుళ్ళిపోతున్న పరిస్థితి నెలకొంది. దీంతో దిగుబడిపై ప్రభావం పడటం వల్ల మదనపల్లి మార్కెట్ కు దిగుబడి తగ్గింది. గతేడాది ఇదే సమయంలో రోజు సగటున దాదాపు 700 మెట్రిక్ టన్నుల టమోటా మదనపల్లి మార్కెట్ కు రాగా ప్రస్తుతం 150 మెట్రిక్ టన్నులకు దిగుబడి పడిపోయింది. మదనపల్లి సరిహద్దున ఉండే కర్ణాటక ప్రాంతంలోని కోలారు, చింతామణి, ముల్బాగల్ ప్రాంతాల నుంచి కూడా ఆశించిన మేర మదనపల్లి మార్కెట్ కు టమోటా దిగుబడి కాకపోవడంతో ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి.తగ్గట్టుగా మదనపల్లి మార్కెట్ లో టమోటా అందుబాటులో లేకపోవడం, మరోవైపు టమోటా కొనుగోలుకు బయట నుంచి ట్రేడర్లు కూడా ఆసక్తి చూపుతున్నడంతో మదనపల్లి మార్కెట్లో టమోటా కు డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలోనే గత 10 రోజుల క్రితం రూ.10 పలికిన కిలో టమోటాధర ఇప్పుడు ఏకంగా రూ. 60 కు పైగానే ఉంటోంది. మొంథా తోపాటు వరుసతుఫానుల ప్రభావంతో కురుస్తున్న వర్షాలు కారణంగా టమోటా ధరలు పెరుగుతున్నట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. తగ్గిన దిగుబడి తో నిన్న మదనపల్లి మార్కెట్ కు వచ్చిన 140 మెట్రిక్ టన్నుల టమోటా రాగా మొదటి రకం కిలో టమోటా ధర రూ. 52 నుంచి రూ.63 వరకు పలుకగా రెండో రకం ధర రూ. 33 నుంచి 50 లు దాకా పలికింది. దీంతో ధరలు ఆశాజనకంగా ఉన్న దిగుబడి టమోటా సాగు చేసిన రైతులను పెరుగుతున్న ధరలు ఊరించని పరిస్థితి నెలకొంది.



# పదో తరగతి పరీక్షలకు వంద రోజుల ప్లాన్

**విజయవాడ, నవంబర్ 27, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ఇంటర్మీడియట్ బోర్డు 'సంకల్ప్-2026' కార్యక్రమాన్ని చేపట్టింది. 50 రోజుల ప్రణాళికతో కూడిన షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు డైరెక్టర్ రంజిత్ బాషా విడుదల చేశారు. నవంబరు 24 నుంచి ఫిబ్రవరి 20 వరకు ఈ ప్రణాళిక అమలు చేయనున్నారు. సంకల్ప్ ప్రణాళిక ప్రకారం.. రోజూ ఉదయం 9.10 నుంచి 12.40 గంటల వరకు అన్ని సబ్జెక్టుల్లో బోధించని అంశాలను పూర్తి చేయాల్సి ఉంటుంది. మధ్యాహ్నం 1.20 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రివిజన్, ఇతర టెస్ట్‌లు విద్యార్థులకు నిర్వహించాలి. డిసెంబరు 15 నుంచి 20 వరకు ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహిస్తారు. ఆ తర్వాత డిసెంబరు 22 నుంచి ఫిబ్రవరి 20 వరకు స్పెషల్ క్లాసులు ఉంటాయి. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జూనియర్ కాలేజీల్లో ఈ ప్రణాళికను అమలు చేయాలని ఇంటర్ బోర్డు సూచించింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2026 మార్చి 16 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు విద్యాశాఖ ఇటీవల షెడ్యూలు కూడా విడుదల చేసింది. షెడ్యూలు ప్రకారం పరీక్షలకు వంద రోజులు సమయం ఉంది. ఇప్పటికే పరీక్ష కేంద్రాల ఎంపిక, అక్కడ ఉన్న వసతులపై విద్యాశాఖాధికారులు పరిశీలన చేశారు. అవసరమైన చోట వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నారు. గత ఏడాది ఆశించిన ఫలితాలు రాకపోవడంతో ఈసారి ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళుతున్నారు. దీంతో విద్యాశాఖ అధికారులు గతంలో కన్నా ఈ ఏడాది నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రణాళికలు



రూపొందించింది.ప్రతీరోజు తెల్లవారుజామున 4 గంటలకే నిద్రలేచి చదువుకోవాలి. ఏ సబ్జెక్టు అయినా రెండు లేదా మూడు భాగాలుగా విభజించుకోవాలి. పరీక్ష గడువు కాలాన్ని బట్టి కొంత సమయం రివిజన్‌కు కేటాయించి, మిగిలిన వాటిని పాఠ్యాంశాలు చదవడానికి కేటాయించాలి. రోజూ 20 నిమిషాల పాటు ధ్యానం చేయాలి. గత పబ్లిక్ పరీక్షల ప్రశ్నపత్రాలు చదివి సాధన చేయాలి. చదివిన ప్రశ్నలను చూడకుండా రాయాలి. వేగంగా రాసే విధానం అలవాటు చేసుకోవాలి. బిట్‌పేపరుపై నిర్లక్ష్యం వదిలి క్షుణ్ణంగా చదవాలి. సందేహాలుంటే ఉపాధ్యాయులతో చర్చిస్తూ అనుమానాలు నివృత్తి చేసుకోవాలి.. ఈ మేరకు కార్యచరణతో వంద రోజుల ప్రణాళికను అన్ని పాఠశాలల్లో అమలు చేయాలని అధికారులు సూచించారు. అలాగే వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిపెట్టి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని పేర్కొన్నారు.

# చేతికొస్తున్నపంటలకు దక్కని మద్దతు ధరలు

**తిరుపతి, నవంబర్ 27, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్‌లో రైతులు పంట చేతికి వచ్చిన ప్రతీ సారి ఇబ్బంది పడుతున్నారు. మొదట తోతాపురి మామిడి కాయలకు డిమాండ్ లేక ఆందోళన చెందారు. తర్వాత ఉల్లి పంట పరిస్థితి అదే. ఇప్పుడు అరటి పంటలకూ డిమాండ్ ఉండటం లేదు. గత ఆర్థిక సంవత్సరంలో తోతాపురి మామిడి రైతులు ధరలు పడిపోవడంతో రూ.1,000 కోట్ల నష్టం చవిచూశారు. సెప్టెంబర్‌లో ఉల్లి ధరలు పడిపోయి, కర్నూల్, కడప జిల్లాల్లో రైతులు పంటను పారబోశారు. ఇప్పుడు అరటి పంటలకూ అదే పరిస్థితి వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో 18 ముఖ్య ఆహార పంటల్లో మామిడి, ఉల్లి, అరటి ప్రధానమైనవి. 2024-25లో మామిడి పంటలు అధిక ఉత్పత్తి ధర తగ్గుబాటు కారణంగా రైతులు భారీ నష్టం చవిచూశారు. ప్రభుత్వం కొంత సాయం చేసింది. సెప్టెంబర్‌లో ఉల్లి రైతులకు అదే సమస్య వచ్చింది.ఇప్పుడు అరటి రైతులు గగ్గోలు పెడుతున్నారు. డిమాండ్ , ఎగుమతులు తగ్గడం, లోకల్ మార్కెట్ స్థిరత్వం లేకపోవడం వల్ల ధర పడిపోయాయి. 2025లో ఆంధ్రలో హార్టికల్చర్ పంటలు 30 శాతం పెరిగింది. కానీ మద్దతు ధర విధానం సరిగ్గా లేకపోవడం వల్ల రైతులు లాభాలు పొందలేకపోతున్నారు. ఫలితంగా,

రైతుల ఆదాయం 40 శాతం తగ్గిందని చెబుతున్నారు. సెప్టెంబర్ 2025లో ధరల పతనంతో రూ.50,000/ హెక్టారుకు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. - 24,000 మంది రైతులు ప్రయోజనం పొందారు. నవంబర్ 2025లో మార్కెట్ ధరలు మెరుగుపడ్డాయి. జూలై 2025లో కేంద్రం మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ఆమోదించి తోతాపురి రైతులకు రూ.1,490 క్వింటాల్ మద్దతు ధర నిర్ణయించింది. రాష్ట్రం రూ.4 కేజీ సబ్సిడీ మొత్తం రూ.260 కోట్లు ఇచ్చింది. అక్టోబర్ 2025లో రూ.172.84 కోట్లు 37,881 మంది రైతుల అకౌంట్లలో జమ చేశారు. చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో రైతులు ప్రధానంగా ప్రయోజనం పొందారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రైతు పథకాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు

ప్రారంబించడం వంటి చర్యలు ప్రకటించింది. అరటి పంటలకు %మీర్రా% ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నామనిప్రకటించారు. కానీ, ఇదంతా పేపర్ల మీదనే ఉన్నాయని రైతుల వరకూ వెళ్లడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం డిమాండ్ ఉన్న పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని చెబుతుంది. ఇన్‌పుట్ సబ్సిడీలు, కోల్డ్ స్టోరేజ్ సమస్యలు ఉండటంతో రైతులు మధ్యవర్తుల చేతిలో మోసపోతున్నారు. 2025లో హార్టికల్చర్ పంటలకు 1500 కోట్లు బడ్జెట్ కేటాయించినప్పటికీ, గ్రౌండ్ లెవల్‌లో అమలు జరగడం లేదు. పంటలు అనూహ్యంగా ఎక్కువగా పండటం వల్ల ఇతర చోట్ల డిమాండ్ తగ్గిపోవడం వల్ల సమస్యలు వస్తున్నాయి. ప్రభుత్వం ఎంత సాయం చేసినా రైతులు మాత్రం నష్టపోతూనే ఉన్నారు.

# టీడీపీలో పంచాయితీలు

**కడప, నవంబర్ 27, పెన్ పవర్:**
తెలుగుదేశం పార్టీకి ఈసారి ఏంటో కానీ అధినాయకుడు ఒకవైపు లాగుతుంటే.. ఎమ్మెల్యేలు మరొక వైపు లాగుతున్నారు. ముఖ్యంగా ఈ టర్మ్ లో మాత్రం టీడీపీని దారుణంగా నష్టపరుస్తుంది ఖచ్చితంగా ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలే. ఎందుకంటే గతంలో ఇలాంటి పరిస్థితులు ఉండేవి కావు. తమ నియోజకవర్గంలో ఏదైనా సమస్యలున్నా అధినాయకత్వంతో చెప్పుకునే వారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. నాయకత్వం మాట పెడచెవిన పెట్టి తాము అనుకున్నది మీడియా ముందు చెప్పేస్తున్నారు. దీంతో టీడీపీకి భారీగా డ్యామేజీ అవుతుంది. తాజాగా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరద రాజులు రెడ్డి కూడా అలాంటి కోవలోకి వెళ్లినట్లే కనిపిస్తుంది. అసలే రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తుందని వైసీపీ చేస్తున్న విమర్శలకు వరదరాజులు రెడ్డి వంత పాడినట్లుంది.. ప్రొద్దుటూరులో బంగారం వ్యాపారాలకు కొదవలేదు. బంగారం దుకాణాలు లెక్కకు మించి ఉన్నాయి. అయితే బంగారం వ్యాపారులను బెదరించి పోలీసులు ప్రయివేటు పంచాయతీలు చేస్తున్నారని సాక్షాత్తూ

ప్రొద్దుటూరు టీడీపీ ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి పోలీసులపై ఫైర్ అవ్వడం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశంగా మారింది. రాజకీయం కోసం బంగారం వ్యాపారులకు అండగా ఉండటంలో తప్పులేదు. కానీ అదే సమయంలో ప్రభుత్వంలో ఉన్న సమయంలో పోలీసులపై నెగిటివ్ కామెంట్స్ చేయడం ఇప్పుడు హాట్ హాట్ గా మారింది. బంగారు వ్యాపారి శ్రీనివాసులును అన్యాయంగా అరెస్ట్ చేశారని, ఏడు కోట్ల రూపాయల అప్పు వసూళ్లలో పోలీసులు ప్రమేయం ఉందని వరద రాజులు రెడ్డి చెప్పారు తమ విధులను మానేసి ప్రయివేటు పంచాయతీలు చేయడం, సివిల్స్ తగాదాల్లో తలదూర్చడమేంటని అధికార పార్టీ ఎమ్మెల్యేనే ప్రశ్నించడం ఇప్పుడు వైసీపీకి కలసి వచ్చింది. పోలీసుల వ్యవహార శైలిని టీడీపీ ఎమ్మెల్యేలే తప్పుపడుతున్నారంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ పెడుతున్నారు. ఇక వైసీపీ సంగతి పక్కన పెడితే అసలు అధికారంలో ఉన్నప్పుడు ఏదైనా జరిగితే అది ఉన్నతాధికారుల దృష్టికో, జిల్లా ఇన్ ఛార్జి మంత్రికో చెప్పి పరిష్కరించుకోవాలని, లేకుంటే హైకమాండ్ ను సంప్రదించాలని, అంతేకాని ఇలా మీడియా సమావేశాలు పెట్టి పోలీసుల తీరును విమర్శించడం కేవలం హోం మంత్రిత్వ శాఖకు మాత్రమే కాదు...చంద్రబాబు సర్కార్ పైన కూడా పడుతుందన్నది ఈ పెద్దాయనకు తెలియదా? అంటే తెలుసు. ఎందుకు తెలియదు. అయినా అన్నారంటే డోన్ కేర్ అన్నమాటేగా.

## దీప్తి శర్మకు జాక్ పాట్.. గంటలోనే నలుగురు స్టార్ ప్లేయర్స్‌ను కొనేసిన యూపీ వారియర్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉమెన్స్ ప్రీమియర్ లీగ్–2026 సీజన్ మెగా వేలం గురువారం (నవంబర్ 27) ఢిల్లీలో ప్రారంభమైంది. మెగా ఆక్షన్ కావడంతో స్టార్ ప్లేయర్స్ పై భారీ హైప్ నెలకొంది. మొత్తం 277 మంది ప్లేయర్స్ మెగా ఆక్షన్ లోకి వచ్చారు. ఇందులో 73 స్థానాల కోసం ప్లేయర్స్ పోటీ పడనున్నారు. 194 మంది భారత ప్లేయర్స్ ఉన్నారు. వీరిలో 52 మంది క్యాప్?డ్ ప్లేయర్స్ ఉండగా, 142 మంది అన్ క్యాప్?డ్ ప్లేయర్స్ ఉన్నారు. డబ్ల్యూపీఎల్ జట్లు ముంబై, బెంగుళూర్, గుజరాత్, ఢిల్లీ, యూపీ ఐదు ఫ్రాంచైజీలు తమ జట్టును పటిష్టం చేసుకోవడానికి సిద్ధమయ్యాయి. ఇప్పటివరకు జరిగిన ఈ మెగా ఆక్షన్ లో టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ దీప్తి శర్మకు భారీ ధర లభించింది. యూపీ వారియర్స్ ఈ ఆల్ రౌండర్ ను రూ. 3.2 కోట్లకు కొనుగోలు చేసింది. మెగా ఆక్షన్ కు ముందు ఉమెన్స్ వరల్డ్ కప్‌లో ఆల్‌రౌండ్ షో చూపెట్టిన దీప్తి శర్మకు విమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో నిరాశ ఎదురైంది. ఆమెను యూపీ వారియర్స్ రిటేన్ చేసుకోలేదు. మెగా టోర్నీలో దీప్తి 215 రన్స్, 22 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ద టోర్నీగా నిలిచింది. అలాగే గతేడాది డబ్ల్యూపీఎల్‌లోనూ ప్లేయర్ ఆఫ్ ద టోర్నీగా నిలిచినా ఫ్రాంచైజీ ఆమెపై కరుణ చూపలేదు. అయితే ప్రస్తుతం జరుగుతున్న మెగా ఆక్షన్ లో అదే జట్టు ఈ యూపీ ఆల్ రౌండర్ ను భారీ ధరకు కొనుగోలు చేయడం విశేషం. న్యూజిలాండ్ యంగ్ ఆల్ రౌండర్ అమేలియా కెర్ ను ముంబై ఇండియన్స్ రూ. 3 కోట్ల ధరకు సొంతం చేసుకుంది. కెర్ ను కూడా ముంబై రిలీజ్ చేసి ప్రస్తుతం జరుగుతున్న మెగా ఆక్షన్ లో భారీ ధరకు తీసుకుంది. ఇటీవలే బిగ్ బాష్ లీగ్ లో మెరుపు సెంచరీ చేసిన మెగ్ లానింగ్ ను 1.9 కోట్లకు యూపీ వారియర్స్ దక్కించుకుంది. కెప్టెన్ గా లానింగ్ వరుసగా మూడేళ్లు ఢిల్లీ జట్టును ఫైనల్ కు తీసుకెళ్లినా ఆమెను ఢిల్లీ రిలీజ్ చేసింది. భారత స్పిన్నర్ శ్రీ చరనికి మంచి ధర లభించింది. రూ. 1.3 కోట్లకు ఢిల్లీ క్యాపిటల్స్ ఈ ఆఫ్ స్పిన్నర్ ను దక్కించుకుంది.

సీనియర్ ప్లేయర్, గత సీజన్ లో ఆర్సీబీ జట్టుకు ఆడిన సోఫీ డివైన్ ను రూ. 2 కోట్లకు గుజరాత్ జెయింట్స్ కొనుగోలు చేసింది. ఇంగ్లాండ్ స్టార్ స్పిన్నర్ సోఫీ ఎక్లెస్టోన్ ను కూడా యూపీ వారియర్స్ దక్కించుకోవడం విశేషం. ఆస్ట్రేలియా ఓపెనర్ లిచ్‌ఫీల్డ్ ను కూడా యూపీ వారియర్స్ దక్కించుకుంది. వరల్డ్ కప్ ఫైనల్లో ఇండియాపై సెంచరీ కొట్టిన ఈ ఆసీస్ ఓపెనర్ ను రూ.1.2 కోట్లకు కొనుగోలు చేసింది.

## అప్పటివరకు హెడ్ కోచ్‌ను మార్చే ఆలోచన లేదు: గంభీర్‌కు బీసీసీఐ సపోర్ట్



**హైదరాబాద్ పెన్ పవర్:** స్వదేశంలో సౌతాఫ్రికాపై రెండు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను టీమిండియా 0–2 తేడాతో కోల్పోయిన తర్వాత టీమిండియా హెడ్ కోచ్ గంభీర్ పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. గంభీర్ భారత కోచ్ గా జట్టులోకి రావడంతోనే పరాజయాలు ఎక్కువయ్యాయని తీవ్రంగా తమ నిరాశను వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గౌహతి వేదికగా బుధవారం (నవంబర్ 26) జరిగిన రెండో టెస్టులో సౌతాఫ్రికా చేతిలో టీమిండియా 408 పరుగుల తేడాతో ఘోరంగా ఓడిపోవడంతో టీమిండియా టెస్ట్ భవిష్యత్ డైలమాలో పడింది. దీంతో గంభీర్ ను భారత జట్టు కోచ్ గా తొలగించాలనే డిమాండ్స్ వినిపించాయి. గంభీర్ కూడా తన భవిష్యత్ ను బీసీసీఐ నిర్ణయిస్తుందని షాకింగ్ కామెంట్స్ చేశాడు. తన పదవీకాలంలో సాధించిన విజయాలనూ గుర్తు పెట్టుకోవాలన్నాడు. గంభీర్ కామెంట్స్ పై బీసీసీఐ స్పందించింది. సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్ వైట్ వాష్ తర్వాత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌ను తొలగించే ప్రతిపాదనను తోసిపుచ్చింది. జట్టు పరివర్తన దశలో ఉన్నందున బోర్డు ఎటువంటి నిర్ణయం తీసుకోవడానికి తొందరపడదని బీసీసీఐ అధికారి ఒకరు వెల్లడించారు. సెలెక్టర్లు, జట్టు మేనేజ్‌మెంట్‌తో బోర్డు చర్చలు జరుపుతుందని గంభీర్ ను తొలగించే ఆలోచన లేదని బీసీసీఐ అధికారి అన్నారు. బీసీసీఐ అధికారి మాట్లాడుతూ ఇలా అన్నారు.. "గంభీర్ విషయంలో బీసీసీఐ ఎటువంటి నిర్ణయం తీసుకోవడంలో తొందరపడదు. జట్టు పరివర్తన దశలో ఉంది. ప్రపంచ కప్ దగ్గర పడుతున్నందున ఇప్పుడు కోచ్ ను మార్చే ఉద్దేశ్యం లేదు. గంభీర్ తో ఒప్పందం 2027 ప్రపంచ కప్ వరకు ఉంది. ఆ తర్వాతే అతనిపై నిర్ణయం తీసుకుంటాం. సెలెక్టర్లు, జట్టు మేనేజ్‌మెంట్‌తో బీసీసీఐ మాట్లాడుతుంది". అని బీసీసీఐ అధికారి తెలిపారు.

**సిరీస్ ఓటమి తర్వాత గంభీర్ కామెంట్స్:**

"నా విషయంలో బీసీసీఐ నిర్ణయం తీసుకోవాలి. ఇండియా క్రికెట్ ముఖ్యం, నేను కాదని కోచ్‌గా బాధ్యతలు తీసుకున్నప్పుడే చెప్పా. ఇప్పుడు కూడా అదే మాట చెబుతున్నా. ప్రజలు విజయాలను చాలా త్వరగా మర్చిపోతారు. ఎందుకంటే ఇంగ్లండ్‌లో యువ జట్టుతో ఫలితాలు సాధించిన వ్యక్తిని నేనేనన్న విషయం మర్చిపోయి కివీస్ చేతిలో వైట్‌వాష్‌ను గుర్తు పెట్టుకున్నారు. నేను చాంపియన్స్, ఆసియా ట్రోఫీని కూడా గెలిచిన వ్యక్తిని". అని గౌతీ గుర్తు చేశాడు.

**టెస్టుల్లో గంభీర్ కు బ్యాడ్ రికార్డ్:**

టీమిండియా హెడ్ కోచ్ గా గౌతమ్ గంభీర్ అడుగుపెట్టినప్పటి దగ్గర నుంచి భారత జట్టు టెస్టుల్లో విజయాల కోసం తీవ్రంగా శ్రమిస్తోంది. వైట్ బాల్ ఫార్మాట్ లో అదరగొట్టిన టెస్టుల్లో మాత్రం ఆశించిన స్థాయిలో రాణించలేకపోతుంది. తాజాగా సౌతాఫ్రికాతో ముగిసిన రెండో టెస్టులో ఓటమి తర్వాత గంభీర్ పై విమర్శలు ఎక్కువయ్యాయి. ఇప్పటివరకు గంభీర్ కోచ్ గా భారత జట్టు ఆరు టెస్ట్ సిరీస్ లు ఆడింది. వీటిలో రెండు గెలిచి మూడు ఓడిపోయింది. ఇంగ్లాండ్ తో జరిగిన సిరీస్ సమమైంది. గెలిచిన రెండు సిరీస్ లు కూడా బలహీనమైన బంగ్లాదేశ్, వెస్టిండీస్ లపై కావడంతో గంభీర్ హెడ్ కోచ్ గా ఇప్పటివరకు విఫలమయ్యాడనే చెప్పాలి.

## డబ్ల్యూపీఎల్ వేలం: రూ.1.30 కోట్లు పలికిన తెలుగమ్మాయి శ్రీ చరణి




**హైదరాబాద్ పెన్ పవర్: హైదరాబాద్ పెన్ పవర్:** మహిళల ప్రీమియర్ లీగ్ 2026 మెగా వేలంలో తెలుగు తేజం, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువ స్పిన్నర్ శ్రీ చరణి సంచలనం సృష్టించింది. ఈ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు రూ. 1.30 కోట్లకు కొనుగోలు చేసింది. ఇది డబ్ల్యూపీఎల్ చరిత్రలో ఆమెకు లభించిన అత్యధిక ధర కావడం విశేషం.గురువారం న్యూఢిల్లీలో జరిగిన ఈ వేలంలో శ్రీ చరణి కోసం ఫ్రాంచైజీలు తీవ్రంగా పోటీ పడ్డాయి. ఆమె బేస్ ప్రైస్ రూ. 30 లక్షలు కాగా, ఢిల్లీ క్యాపిటల్స్, యూపీ వారియర్స్ మధ్య హోరాహోరీ బిడ్డింగ్ జరిగింది. చివరికి ఢిల్లీ ఆమెను దక్కించుకుంది. గత సీజన్‌లోనూ ఢిల్లీ తరపున ఆడిన ఆమె, కేవలం రెండు మ్యాచ్‌లలో 4 వికెట్లు తీసి అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది. ఇదే ఆమె ధర భారీగా పెరగడానికి కారణమైంది.కడప జిల్లాకు చెందిన 21 ఏళ్ల శ్రీ చరణి ఇటీవల భారత జట్టు తరపున వరల్డ్ కప్ టోర్నీలో 9 మ్యాచ్‌లలో 14 వికెట్లు పడగొట్టింది. కీలకమైన సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లలో ఆమె తన పొదుపైన బౌలింగ్ తో భారత్ విజయంలో కీలక పాత్ర పోషించింది. మరోవైపు, ఈ వేలంలో న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ అమీలియా కెర్‌ను ముంబై ఇండియన్స్ రూ. 3 కోట్లకు కొనుగోలు చేయగా, సోఫీ డివైన్‌ను గుజరాత్ జెయింట్స్ రూ. 2 కోట్లకు సొంతం చేసుకుంది. అయితే, ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ అలిస్సా హీలీ తొలి రౌండ్‌లో అమ్ముడుపోకపోవడం ఆశ్చర్యం కలిగించింది.

# 'దంగల్' రికార్డులను టార్గెట్ చేసారా?

భారతీయ చిత్ర పరిశ్రమలో భారీ వసూళ్లు సాధించిన చిత్రమేది? అంటే అందరికీ గుర్తొచ్చేది %-%దంగల్%-%. అమీర్ ఖాన్ ప్రధాన పాత్రలో నితీష్ తివారీ తెరకెక్కించిన చిత్రం ఏకంగా 2000 కోట్ల వసూళ్లతో సరికొత్త రికార్డు సృష్టించింది. అదీ ఒకే భాగంగా రిలీజ్ అయి అన్ని కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఇండియాలో వసూళ్ల కంటే? చైనా మార్కెట్ నుంచే 1300 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇండియన్ మార్కెట్ నుంచి సాధించింది కేవలం 700 కోట్లు మాత్రమే. రెజ్లింగ్ నేథ్యంలో తెరకెక్కిన సినిమా కావడంతో చైనా ప్రేక్షకులు ఆ చిత్రానికి బ్రహ్మరథం పట్టారు.

**రికార్డులు తిరగ రాసేలా:**

ఇండియన్ బాక్సాపీస్ లెక్కల పరంగా చూస్తే %-%బాహుబలి%-, -%పుష్ప%-% లాంటి చిత్రాలు భారీ వసూళ్లు సాధించిన చిత్రాలుగా కనిపిస్తున్నాయి. వాటి సంగతి పక్కన బెడితే? 2000 కోట్ల రికార్డును తిరగరాసేది మళ్లీ నితీష్ తివారీనేనా అంటే? అవుననే అనాలి. ప్రస్తుతం రణబీర్ కపూర్, సాయిపల్లవి ప్రధాన పాత్రల్లో ఇతిహాసం




%-%రామాయణాన్ని%-% రెండు భాగాలు గా తివారీ తెరకెక్కిస్తోన్న సంగి తెలిసిందే. ఈ సినిమా వందల కోట్లలో ఉంది. ఇప్పటికే మొదటి భాగం రామాయణం షూటింగ్ పూర్తయింది. వచ్చే ఏడాది దీపావళి సందర్భంగా తొలి భాగం రిలీజ్ కానుంది.


**హాలీవుడ్ లో భారతీయ కథలు:**

మొదటి భాగానికి సంబంధించి పోస్ట్ ప్రడక్షన్ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. ఈ కథ కూడా విజువల్ ట్రీట్ గా హైలైట్ అవుతుందని నితీష్ చెప్పుకొచ్చాడు. రెండు సంవత్సరాల కష్టం రిలీజ్ అవుతుందని..తనకి కూడా లోలోపల టెన్షన్ ఉందన్నాడు. మరి ఈ సినిమా బాక్సాఫీస్ స్టామినా ఎంత? 2000 కోట్ల వసూళ్లు రాబట్టే సత్తా ఉందా? అంటే అందుకు అవకాశాలు కనిసిస్తున్నాయి. %-%రామాయణం%-% అంటే భారత్ లోనే కాదు ప్రపంచ దేశాల్లోనూ ఎంతే క్రేజ్ ఉంది. భారతీయ చారిత్రాత్మక అంశాలను ఆధారంగా చేసుకునే హాలీవుడ్ లో కూడా సినిమాలు చేస్తున్నారు.

**మోదీ పర్యటనలు కలిసొచ్చేలా:**

అవతార్ కథలకు స్పూర్తి భారతీయ పుస్తకాలే. భాగవతం, మహాభారతం వంటి వాటికి ప్రపంచ దేశాల్లో ఎంతోప్రత్యే కత ఉంది. అందులోనూ రాముడు..సీత.. అంజనేయుడు.. లంకేశ్వరుడు కథ అంటే? ఎంతో ఆసక్తిగానూ ఉంటుంది. ఆ కథకు విజువల్ ట్రీట్ ఇస్తోన్న చిత్రం కావడంతో? ప్రపంచ దేశాల్లో రామాయణం భారీ ఎత్తున రిలీజ్ ప్లానింగ్ రెడీ అవుతోంది. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించే దేశాల్లో ప్రత్యేకంగా రిలీజ్ చేయనున్నారు. మోదీ అధికారంలోకి రావడంతో భారతీయ హిందు సంప్రదాయాలు మరింత విశ్వవ్యాప్తమయ్యాయి. అది కూడా ఈ సినిమాకు ప్రధానంగా కలిసొచ్చే అంశంగా చెప్పొచ్చు. మరి ఈ అంచనాలను రామాయణం అందుకుంటుందా? లేదా? అన్నది చూడాలి.




Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965